

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 26 అక్టోబర్ 2025



## ప్రైవేట్ స్లీపర్ బస్సుల్లో ప్రయాణం

# భద్రమేనా..?




- ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో తనిఖీలు లేవు
- మామూళ్ల మత్తులో రవాణా శాఖ అధికారులు
- పేరుకే టు ప్లస్ టు సీటింగ్ పర్మిషన్
- స్లీపర్‌గా మార్పు చేస్తున్న బస్సుల యజమాన్యం
- పట్టించుకోని రవాణా శాఖ
- కర్నూలు ఘటనతో మేల్కొన్న రవాణా, పోలీస్ శాఖలు
- తిరుపతిలో షెడ్లకే పరిమితమైన స్లీపర్ బస్సులు

**మేజర్‌న్యూస్ ప్రతినిధి, తిరుపతి:** ప్రవేట్ స్లీపర్ బస్సుల్లో ప్రయాణించాలంటే ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు. బస్సుల్లో కల్పిస్తున్న సౌకర్యాలు దేవుడెరుగు... మనము గమ్యస్థానానికి చేరుతామో లేదోనన్న భయాందోళనలు ప్రయాణికుల్లో కలుగుతున్నాయి. రెండు రోజుల క్రితం హైదరాబాదు నుండి బెంగళూరుకు వెళుతున్న ప్రైవేట్‌ట్రావెల్స్ స్లీపర్ బస్సు కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ప్రవేట్ వి.కావేరి ట్రావెల్స్ స్లీపర్ బస్సు ప్రమాద సంఘటనలో 19 మంది ప్రయాణికుల ప్రాణాలు గమ్యస్థానాలు చేరకముందే గాలిలో కలిసిపోయాయి. గాఢనిద్రలో ఉన్న స్లీపర్ బస్సులోని ప్రయాణికుల్లో 19 మంది సజీవ దహనమయ్యారు. ఈ ఘటనతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతి నుంచి ప్రతిరోజు వేలమంది చెన్నై, బెంగళూరు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదు నగరాలకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. ప్రయాణికుల్లో చాలామంది స్లీపర్ బస్సుల్లో ప్రయాణించేందుకు ఆసక్తి కనపరుస్తుంటారు. కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు కాలిపోయిన ఘటనతో ప్రయాణికులు ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లో ప్రయాణించాలంటే బయానికి గురవుతున్నారు. గురువారం, శుక్రవారం రోజులలో తిరుపతిలోని

మిగతా 2లో






### భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో

# నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా వరదలు భారీ వర్షాల విపత్తు నిర్వహణపై జిల్లా ఎస్పీ తుషార్ డూడీతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్‌లు, మండల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మూడు రోజులు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చిత్తూరు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఇవ్వడం జరిగిందని, ఈ నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి అందరూ ఉద్యోగులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా రెవెన్యూ శాఖ డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులందరినీ అప్రమత్తంగా ఉండేలా చూడాలని, శిధిలావస్థలో ఉన్న భవనాలను, పాఠశాలలను గుర్తించి, ఆ ప్రదేశంలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఎత్తైన ప్రదేశాలను సురక్షితమైన ప్రదేశాలను ముందుగానే గుర్తించి ముందు జాగ్రత్త ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. గ్రామ పరిధిలో ఉన్న వాగులు, వంకలు ప్రవాహ తీవ్రతను ముందుగానే గుర్తించి ఎటువంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా వీఆర్వో, వీఆర్ఏ ఇతర మండల పంచాయతీ శాఖల అధికారుల పరిధిలో ఆటోలో మైకల ద్వారా, దండోరా రూపంలో ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేసే విధంగా చూడాలన్నారు. ప్రతిరోజు వర్షపాత నమోదును ఎప్పటికప్పుడు మండల జిల్లా స్థాయిలో తెలిసే విధంగా చూడాలని సంబంధిత శాఖను ఆదేశించారు. భారీ వర్షం కారణంగా పశువులు, గొర్రెలు, మేకలను వాగులు వంకలు దాటే సమయంలో పై నుండి వరద నీరుని ప్రవహించే ప్రదేశాలలో వెళ్లకుండా పశువుల కాపర్లు చూసే విధంగా వారికి అవగాహన

మిగతా 2లో

## పెద్దశేష వాహనంపై మలయప్పస్వామి దర్శనం



8 లో

నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారు పెద్ద శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటల నుండి స్వామి, అమ్మవార్లు తిరుమాడ వీధుల్లో దర్శనమివ్వగా పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

## పిఎం సూర్యఘర్‌లో తిరుపతిని మొదటి స్థానంలో నిలుపుతాం : ఎమ్మెల్యే

**తిరుపతి, మేజర్‌న్యూస్:** పిఎం సూర్యఘర్ పథకం అమలులో తిరుపతిని రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరముందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. ముప్పయ్ వేల పిఎం సూర్యఘర్ కనెక్షన్స్ తిరుపతిలో ఏర్పాటు చేయాలనేది లక్ష్యమన్నారు. శనివారం సాయంత్రం కచ్చపి ఆడిటోరియంలో పిఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోది ఎంతో దూరదృష్టితో పిఎం సూర్యఘర్ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



మిగతా 2లో

## పిఎం సూర్యఘర్‌లో తిరుపతిని మొదటి స్థానంలో నిలుపుతాం

(మొదటిపేజీ తరువాయి)

నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు నారా లోకేష్‌లు పిఎం సూర్యఘర్ ను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. థర్మల్ పవర్ తో కాలుష్యం పెరిగిపోతుందని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణకు సోలార్ పవర్ ను ప్రజలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. దేశంలో కోటి ఇళ్ళకు పిఎం సూర్యఘర్ ఏర్పాటు లక్ష్యమని తిరుపతిలో ముప్పయ్ వేల రూఫ్ టాప్స్ ఏర్పాటు లక్ష్యమని ఆయన తెలిపారు. పిఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుంటే ముప్పయ్ ఏళ్ళు వినియోగించుకోవచ్చని ఆయన చెప్పారు. రెండు, మూడు కిలోవాట్స్ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం అరవై వేలు, డెబ్బైఎనిమిది వేల రూపాయలు సబ్సీడి ఇస్తుందని ఆయన చెప్పారు. ఆరు శాతం వడ్డీతో లోన్లు కూడా సర్వీస్ ప్రొవైడర్స్ ఏర్పాటు చేస్తారని ఆయన తెలిపారు. కావున ప్రజలు పిఎం సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకుని సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసుకుని కాలుష్య నివారణలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పోరేషన్ సహాయ కమిషనర్ అమరయ్య, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణా, బిజేపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, ఎస్పీడిసిఎల్ ఎస్ ఈ చంద్రశేఖర్, గంగమ్మ గుడి పాలకమండలి ఛైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి లు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు చేపట్టాలి-పిఓ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పాఠశాలలో విద్యార్థుల సంఖ్యనుపెంచే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటరమణ ఆదేశించారు. శనివారం వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. అదేవిధంగా వెదురుకుప్పం మోడల్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు సరిపడ గదులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించారు. విద్యార్థుల సౌకర్యార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని గదులను ఉపయోగించుకుని తరగతులను నిర్వహించాలని మోడల్ స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి రెడ్డిని ఆదేశించారు. మోడల్ పాఠశాలలోని విద్యార్థులకు ఉన్నత పాఠశాలలోని తరగతి గదులను కేటాయించాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులకు సూచించారు. మోడల్ పాఠశాలలోని విద్యార్థులకు సంబంధించి అన్ని కార్యక్రమాలు ఉన్నత పాఠశాలలోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ లను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓలు మహేశ్వరరావు, దామోదరం, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన బాలసుబ్రమణ్యం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఆస్ట్రేలియాలో ఏడు రోజులపాటు ప్రయత్నించి శనివారం హైదరాబాద్ శంషాబాద్‌విమానాశ్రయంలో దిగిన మంత్రి నారా లోకేష్‌కు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం ఘన స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఏడు రోజులు పాటు ఆస్ట్రేలియాలో పర్యటించి పలు అంతర్జాతీయ సంస్థలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకొని రాష్ట్రంలో పెట్టుబడుల కోసం పరితపిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత మంత్రి నారా లోకేష్‌ల ఆధ్వర్యంలో రాష్ట్రం రానున్న రోజుల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చెందబోతోందని చెప్పారు. అలాగే తిరుపతి నియోజకవర్గంలో పలు సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తీసుకెళ్లారు.మంత్రికి స్వాగతం పలికిన వారిలో బాలసుబ్రమణ్యంతో పాటు తెలుగు యువత నేత మధు ఉన్నారు.



## పట్టు పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు ప్రోత్సాహక పథకాలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని వాణి మహల్‌లో శనివారం పట్టు రైతుల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో, రైతుల అవగాహనసాంకేతిక పరిజ్ఞానం పెంపు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో డాక్టర్ భరత్ కుమార్ (సైంటిస్ట్–డి,ఆర్ ఇసి, పలమనేరు) పట్టు రైతులకు నూతన సాంకేతిక పద్ధతులపై వివరణాత్మక సూచనలు ఇచ్చారు. ఆయన మల్బరీ (తూదా) సాగులో సరైన ఎరువుల వినియోగం, రోగాల నివారణ చర్యలు, నీటి నిర్వహణ పద్ధతులు, మంచి గూళ్ల దిగుబడి సాధించడానికి పాటించవలసిన యాజమాన్య విధానాలపై విలువైన మార్గదర్శకాలు అందించారు. చిత్తూరు జిల్లా సంయుక్త సంచాలకులు (పట్టు పరిశ్రమ శాఖ) డి.పద్మా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, సైంటిస్టులు సూచించే సాంకేతిక పద్ధతులను ఆచరణలో పెట్టాలని సూచించారు. కొత్త మల్బరీ మొక్కలు నాటిన రైతులకు ఎకరాకు ?22,500, షెడ్ నిర్మాణానికి ?3,37,500, అలాగే రేరింగ్ స్టాండ్ ఏర్పాటు కోసం ?34,125 వరకు సబ్సిడీ అందజేస్తున్నట్లు వివరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పలువురు అధికారులు, పట్టు రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రవేట్ స్లీపర్ బస్సుల్లో ప్రయాణం భద్రమేనా..?

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేట్ ట్రావెల్స్‌లలో హైదరాబాదు విశాఖపట్నం విజయవాడ నగరాలకు రిజర్వేషన్లను నిలుపుదల చేసినట్లు సమాచారం. ఒకపక్క రవాణా శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను శుక్రవారం సాయంత్రం హడావిడిగా తనిఖీలు చేశారు. చాలావరకు బస్సులన్నీ షెడ్ల కే పరిమితమయ్యాయి. తిరుపతి నుంచి ప్రతి రోజు విజయవాడ హైదరాబాదు, విశాఖపట్నం నగరాలకు ప్రైవేట్ ట్రావెల్స్ కు చెందిన స్లీపర్, టూ ప్లస్ టూ సీటింగ్ కెపాసిటీ కలిగిన బస్సులు వెళుతుంటాయి. అయితే ఇప్పుడు ఆ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో ప్రయాణించాలంటే ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు.

**స్లీపర్ బస్సుల్లో అంతంత మాత్రమే వసతులు...** సుదూర ప్రాంతాలకు వెళ్లే స్లీపర్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో ప్రయాణికులు బస్సులు ఎక్కముందు ఒక రకమైన వసతులు కల్పిస్తామంటూ చెబుతారు కానీ టికెట్ కొనుగోలు చేసిన తర్వాత ట్రావెల్స్ బస్సుల యాజమాన్యం వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు. బస్సులకు వెలుపల మాత్రం క్లీన్‌గా శుభ్రంగా ఉంచడంతోపాటు అందమైన స్టిక్కరింగ్ చేసి ప్రయాణికులను ఆకర్షించే విధంగా ఆన్లైన్లలో తమ బస్సుల వివరాలను పొందుపరుస్తారు. తీరా బస్సుల్లో ఎక్కిన తర్వాత అంతంత మాత్రమే వసతులు ఉంటాయని ప్రయాణికులు చెబుతున్నారు.

**స్లీపర్ బస్సుల్లో భద్రతనిల్...** తిరుపతి నుంచి ఎక్కువగా హైదరాబాదు విజయవాడ నగరాలకు స్లీపర్ బస్సులు ప్రతిరోజు 50 నుంచి 70 వరకు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. బస్సులలో ప్రయాణికులకు భద్రత మాత్రం ఉండదనే చెప్పవచ్చు. ఫైర్‌సేఫ్టీ సిస్టం పనిచేయకపోవడం, నిబంధనలకు విరుద్ధంగా బస్సులను మార్పులు చేయడం, 2×2 సీటింగ్ కెపాసిటీ కలిగిన బస్సులను స్లీపర్‌గా మార్పు చేయడం వంటి నిబంధనలు బస్సుల యాజమాన్యాలు ఉల్లంఘిస్తుంటారు. రవాణా శాఖ అధికారులు ఆకస్మికంగా ప్రవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేయాల్సి ఉంది. కానీ రవాణా శాఖ అధికారులు మామూళ్లకు అలవాటు పడడంతో వాటిని తనిఖీలు చేసిన దాఖలాలు అయితే ఎక్కడ రాష్ట్రవ్యాప్తంగా కనపడటం లేదు. కర్నూలు జిల్లాలో జరిగిన సంఘటనతో రాష్ట్రవ్యాప్తంగా గురు, శుక్రవారాల్లో రవాణా పోలీస్ శాఖ అధికారులు నామమాత్రపు తనిఖీలు చేపట్టి ఫైన్లు వేసి చేతులు దులుపుకున్నారు.

**వేరే రాష్ట్రాలలోరిజిస్ట్రేషన్.. నడిపేదేమో ఇక్కడ...** అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, డయు డామన్ లతోపాటు మరికొన్ని రాష్ట్రాలలో స్లీపర్ బస్సులకు టాక్సు తక్కువగా ఉంటాయి. దీంతో బస్సుల నిర్వాహకులు ఆయా రాష్ట్రాలకు వెళ్లి బస్సులు కొనుగోలు చేసి ఏపీ తెలంగాణ రాష్ట్రాలలో నడపడంతోపాటు స్లీపర్ బస్సులలో ఉండాల్సిన మార్పులు లేకపోవడం, వాటిని రవాణా శాఖ అధికారులు పట్టించుకోకపోవడం ప్రమాదాలకు ఒక కారణంగా చెప్పవచ్చు.

**మామూళ్ల మత్తులో రవాణా శాఖ అధికారులు...** 2×2 సీటింగ్, స్లీపర్ ప్రైవేటుబస్సుల యాజమాన్యం రవాణాశాఖ అధికారుల నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేశారు. అందుకు ప్రధాన కారణం రవాణా శాఖలోని అధికారులు మామూళ్లమత్తుకు అలవాటు పడడంతో పాటు



పోలీస్‌శాఖలో కూడా అక్కడక్కడ నెలవారి మామూళ్లు అప్పజెప్పి తుండడంతో పట్టించుకోవడం లేదని ఆరోపణలు రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో ఫైర్ సేఫ్టీ ఉండడం లేదు, ఏదైనా అనుకోని ప్రమా దాలు జరిగినప్పుడు లాకింగ్ సిస్టం ఓపెన్ కాకపోవడంతో డోర్లు తెచ్చుకోవడం లేదు, ప్రతి ఏడాది ఫిట్నెస్ సర్టిఫికెట్‌కు రవాణా శాఖకు వద్దకు వెళ్లినప్పుడు రవాణాశాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించకపోవడం. నామమాత్రంగా బస్సులను తనిఖీ చేసి సర్టిఫి కెట్లు ఇవ్వటం. బస్సు బాడీని యాజమాన్యం తమకు అనుకూలంగా ఇష్టమొచ్చిన రీతిలో తక్కువ ఖర్చుతో రూఫింగ్, ఫ్లోరింగ్ చేయించడం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు భద్రతపై అవగాహన కల్పించకపోవడం ప్రధానంగా బస్సుల యాజమాన్యం తప్పిదమే. అంతేకాకుండా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులకు స్పీడ్ లిమిట్ తొలగిస్తున్నారు. బెడ్డుకు బెడుతుకు మధ్య గ్యాప్ ఉండాలి గ్యాప్ లేకుండా నిర్వాకులు బస్సులను నిర్మిస్తున్నారు.

**రవాణా, పోలీస్‌శాఖ అధికారుల తనిఖీలు...** కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాద ఘటనతో తిరుపతి చిత్తూరు జిల్లాలోని రవాణా శాఖ అధికారులు పోలీసు అధికారులు అప్రమత్తమై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేపట్టడం జరిగింది. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఇతర పోలీసు అధికారులతో పాటు రవాణా శాఖ అధికారి మురళి, ఆ శాఖకు చెందిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శుక్రవారం తిరుపతిలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేశారు. బస్సులు బయలుదేరే ముందు అన్ని భద్రత ఏర్పాట్లను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు హెచ్చరించారు.

**నిత్యం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేపట్టాలి...** ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను ప్రతిరోజు, లేదా వారంలో రెండు మూడు రోజులు రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపడితే కొంతవరకైనా ప్రమాదాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. రవాణా శాఖ అధికారులు నెలవారి మామూళ్లకు అలవాటు పడటంతో ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం బస్సులో వేగాన్ని నియంత్రణ లేకపోవడం, వారికి ఇష్టం వచ్చిన విధంగా నిబంధనలను సడలించుకోవడం వంటి వాటి వల్లే అనుకోని ప్రమాదాలు చోటు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రయాణికులు చెబుతున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు కఠినతరమైన నిర్ణయాలు తీసుకొని అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)



కల్పించేలా పశుసంవర్ధక శాఖ అధికారులు, గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు పని చేయాలన్నారు. కోతకు వచ్చిన పంటలను వాయిదా వేసుకునేలా, పండించిన ధాన్యాన్ని భద్రపరిచే విధంగా రైతులకు మండల, జిల్లా స్థాయిలో ఉన్నటువంటి అధికారులు అవగాహన కల్పించి ఎలాంటి పంట నష్టం జరగకుండా చూడాలని వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను సూచించారు. కుంటలు, చెరువులు 80 శాతం నిండిన చెరువులను గుర్తించి ఇరిగేషన్ శాఖ వారు పర్యవేక్షించి వాటిని గుర్తించి జిల్లా స్థాయి అధికారులకు ఎప్పటికి అప్పుడు సమాచారాన్ని చేరవేయాలని, అలాగే ఆ చెరువులకు గండి పడే ప్రదేశాలను గుర్తించి, ఇసుక బస్తాలను ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఏర్పాట్లును ప్రతి మండల స్థాయిలో చేసుకోవాలని, ముందస్తుగా మండల గ్రామ స్థాయిలో జెసిబి ఓనర్ల ఫోన్ నెంబర్లను సేకరించి వారు అన్నివేళలా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలలో, పాత భవనాలను గుర్తించి పిల్లలకు సురక్షితంగా ఉండేలా చూడాలన్నారు. తల్లితండ్రులు పిల్లలను చెరువులు, కుంటలు, కాలువలలో నీరు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఈతకు వెళ్లకుండా చూడాలని అన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరా సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే దాని పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు అందరూ అందుబాటులో ఉండాలని తెలిపారు, పూర్తిగా దెబ్బతిన్న రోడ్ల విస్తీర్ణం పరిశీలించాలి నివేదికల సిద్ధం చేయాలి, చిత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో వర్షం కారణంగా డ్రైనేజ్ సమస్యలు తలెత్తకుండా వెంటనే పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. తేనే బండ వద్ద నీవా నది ఉధృతంగా ప్రవహించింది చిత్తూరు కాణిపాకం రోడ్డులో సంతపేట వద్ద కాలవలు పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 108, 104, వాహనాలతో డ్రైవర్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు వైద్య సిబ్బంది 24/7 విధులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గుంతలు, కాలువలు, వాగులు వంతెనలు వద్ద అధికంగా ప్రవహించే ప్రాంతాలలో, అలాగే పట్టణ ప్రాంతాలలో నాళాలలో గుంత ఎక్కువగా ఉన్న ప్రాంతంలో, వాహనాల మళ్లింపు ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్లు ఇతర సంబంధిత అధికారులు ఏర్పాటు చేయాలని, ఏదైనా ప్రమాదం, విపత్తు సంభవించే అవకాశం ఉన్న జరిగిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ కూడా తెలియజేయాలని అన్నారు.ఈ టెలి కాన్ఫరెన్స్ సమావేశంలో డిఆర్ఓ మోహన్ కుమార్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హౌసింగ్‌పై సమీక్ష సమావేశం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలోని శనివారం గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హౌసింగ్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస యోజన గ్రామీణ్ అనే పథకం కింద పక్కాగృహాలు మంజూరు చేసుకునేదానికి కేంద్రం ప్రభుత్వం అవాస్‌ప్లస్ సర్వే అనే యాప్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని, ఆ యాప్‌లో 404 ఎర్రర్ వస్తున్నా



సందర్భంగా ఆ యాప్‌ను పరిశీలించారు. మండలంలోని మొత్తం 1809 గృహాలకు దరఖాస్తులు వచ్చి ఉన్నాయని వాటి పూర్తి సమగ్ర సర్వే కోసం సచివాలయ సిబ్బంది వచ్చి సర్వే నిర్వహిస్తారన్నారు, తహసీల్దార్ కార్యాలయం నందు పొజిషన్ పత్రాలు తీసుకోవాలన్నారు. ఈ సర్వే నవంబర్ 5వ తేది వరకు మాత్రమే ఉంటుందని దరఖాస్తు దారులు అప్రమత్తంగా ఉండి వాటిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ యండీ.షబ్బీర్ ఎంపీడీఓ సాయిప్రసాద్, ఇన్చార్జి భాస్కర్ రావు, హౌసింగ్ సిబ్బంది, సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, రమేష్ పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్‌పై అవగాహన కల్పించిన ఎక్సైజ్ ఎస్ఐ

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని ఆరు మద్యం దుకాణాలను ఎక్సైజ్ ఎస్ఐ మహేష్



తన సిబ్బందితో తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ముఖ్యంగా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నాణ్యమైన మద్యాన్ని ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. క్యూఆర్ కోడ్ గురించి దుకాణం యజమానులకు, దుకాణంలో పనిచేసే సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించారు. బెల్ట్ షాపులకు మద్యం ఇవ్వకుండా స్టాక్ యొక్క వివరాలను తనిఖీ చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకా ఈ తనిఖీలో ఎక్సైజ్ సిబ్బంది సిహెచ్ మస్తానయ్య, ఎం.రవి, పి.నారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు

**నగరి, మేజర్‌న్యూస్:** పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా నగరి పట్టణంలో ఉదయం నగరి పిసిఎన్ ప్రభుత్వ పాఠశాలలో మండల ఎంఈఓ శ్రీదేవి, అదనపు ఎంఈఓ నమశ్శివాయం, నగరి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విక్రమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లైంగిక వేధింపుల నుండి మహిళలు, చిన్న పిల్లలకు రక్షణ అనే అంశంపైన వ్యాసరచన, ఉపన్యాస పోటీలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 19 మంది విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు సురేష్ మరియు పురుషోత్తం, సిఆర్‌పి, సిఆర్ఎంటిలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికైన వారిని జిల్లాస్థాయిలో పోటీలకు తీసుకొని వెళ్ళడం జరుగుతుంది. అదే విధముగా నగరి సబ్ డివిజన్ పరిధిలో నగరి డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుంది.

## కేశవ చౌదరికి జాతీయస్థాయి నిస్సాడు ఐకాన్ అవార్డు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** 2025 సంవత్సరానికిగాను స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ (నిసా) అసోసియేషన్ ఆధ్వర్యంలో అందించే ఎడుఐకాన్ 2025 అవార్డును పెనుమూరుకు చెందిన శ్రీ వెంకటేశ్వర విద్యానికేతన్ హైస్కూల్ అధినేత ఏ.కేశవ చౌదరి అందుకున్నారు. శుక్రవారం విశాఖపట్నంలో నిర్వహించిన ఎడుఐకాన్ 2025 అవార్డు క్రమానికి ముఖ్య అతిథిగా



విచ్చేసిన విశాఖ ఎంపీ మతుకు మిల్లి భరత్, నిషా అధ్యక్షులు కుల భూషణ్ శర్మ, అపస్మా చీఫ్ కృష్ణారెడ్డి, అపస్మా రాష్ట్ర అధ్యక్షులు తులసి విష్ణు ప్రసాద్ చేతుల మీదుగా కేశవ చౌదరి ఈ అవార్డు అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ తమ విద్యాసంస్థల ద్వారా మూడు దశాబ్దాలకు పైగా ఎంతోమంది విద్యార్థులకు సేవలు అందించామన్నారు. తన సేవలు గుర్తించి నేడు అవార్డు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కేశవ చౌదరికి అవార్డు రావడం పట్ల అపస్మా నేతలు, పలు పాఠశాలల నిర్వహకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్నేహితులు హర్షంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్ల రామునాయుడు, మల్ల శ్రీవాణి పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ బాధ్యతలు తీసుకున్న ప్రకాష్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** నూతన తహసీల్దారుగా శనివారం ప్రకాష్ బాధ్యతలు తీసుకున్నారు. గతంలో కడ ఆఫీసులో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తూ శాంతిపురంకు బదిలీ చేశారు. గతంలో శాంతిపురంలో పనిచేస్తున్న తహసీల్దార్ శివయ్యను కుప్పం కడ ఆఫీస్‌కు బదిలీ చేశారు. తహసీల్దార్ ప్రకాష్‌కు శనివారం రెవెన్యూ ఆఫీసులో మండల నాయకులు సన్మానించారు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రెస్కో డైరెక్టర్ అనసూయ, చలపతి తెలుగుదేశం సీనియర్ నాయకులు



మాజీ ఎంపీటీసీ శ్రీరాములు ఉయ్యాల జయరాం రెడ్డి మాజీ యూత్ అధ్యక్షులు కేశవులు చిన్నారి దొడ్డి పార్టీ అధ్యక్షులు జయరాం తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చింది.పార్టీ అధినేత వైయస్ జగన్ పిలుపు మేరకు చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం పోస్టరును ఆవిష్కరించారు. శనివారం చిట్టమూరులోని మండల పరిషత్ ఉపాధ్యక్షులు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర బీసి నాయకులు బద్దిగ వెంకటరమణయ్య నివాసంలో నిర్వహించిన పోస్టరు ఆవిష్కరణ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోస్టర్‌ను ఆవిష్కరించినట్లు నాయకులు తెలిపారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైఎస్ఆర్సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ మురళి ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో నిర్వహించనున్న భారీ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షులు వాకాటి అష్విన్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవారెడ్డి సుధాకర్ రెడ్డి,వంకా చెంచయ్య దీనబంధు,ఆశా శ్రీనివాసులు, రామాపురం మల్లి, పామల మణి, బి.శ్రీనివాసులు, ఆశ మధు, తేరువాయి మణి,యువ నాయకులు బద్దిగ భాను ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## విక్టోరిష్ వాహనం ప్రారంభం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరిలో ఉన్న మారుతి సుజుకి విష్ణు కార్స్ షోరూంలో కొత్తగ విక్టోరిష్ వెహికల్‌ని నగరి ఎంవీఐ వాసుదేవరెడ్డి ప్రారంభించారు. ఇండియా బ్యాంకు మేనేజర్ శివ కుమార్, షోరూం అసిస్టెంట్ సేల్స్‌మేనేజర్ హంనాథ్, సీనియర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ మహేష్, షోరూం సేల్స్ అండ్ సర్వీస్ టీం, సిబ్బంది పాల్గొన్నారు.



## జీఎస్టీ 2.0పై అవగాహన

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలో జీఎస్టీ 2.0పై అవగాహన నిర్వహించారు. శనివారం పట్టణంలోని 11వ క్లస్టర్ పరిధిలో ఇంచార్జి కన్నన్ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి నబి, డీకేపల్లి మణి, యూనిట్ కోఇన్చార్జి వేలు, పార్టీ అధ్యక్షులు అల్లాబకాష్, హరి, బూత్ ఇన్చార్జీలు గనివుల్లా, ఎన్కే మణి, షాదీమహల్ డైరెక్టర్



షహనాజ్, ఎస్టీసెల్ అధ్యక్షులు నాగభూషణం, బూత్ కోఇన్చార్జి అంజద్, డీకేపల్లి మాజీ ఉప సర్పంచ్ సోమశేఖర్, సమీర్,ఫారుక్, చిట్టిబాబు, యల్లప్ప, ఆర్ముగం, మదన్, రఘు, గోవిందా, ధర్మ, అశోక్, సత్యరాజ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర దూదేకుల నూర్ బాషా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా నూరేషా

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రదూదేకుల, నూర్ బాషా సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా అధ్య



క్షుడుగా రొంపిచెర్ల మండ లానికి చెందిన గుమ్మడూరు నూరేషాను నియ మిస్తూ రాష్ట్ర అధ్య క్షులు ఎస్ఎస్. బాజీ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతపురంలో జరిగిన రాష్ట్ర దూదేకుల నూర్‌బాషా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు గుమ్మడూరు నూరేషా మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఓరియెంటేషన్ ప్రోగ్రాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 2025 విద్యా సంవత్సరంలో చేరిన మొదటి సంవత్సరం విద్యార్థినులకు ఓరియంటేషన్ ప్రోగ్రాంను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరుమల నారాయణమ్మ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ కళాశాలలో సీటుపొందడం అదృష్టమని, పూర్వజన్మ సుకృతమన్నారు. విద్యార్థులకు అకడమిక్ విద్యతో పాటు హాస్టల్స్, లైబ్రరీ, ప్రొడక్టివిటీ కౌన్సిల్, ప్లేస్మెంట్ సెల్, స్కిల్ డెవలప్మెంట్ సెల్, రెడ్ క్రాస్, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థులను సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే విధంగా తయారు చేయడంలో అధ్యాపకుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణవేణి, టీటీడీ విద్యాశాఖ సూపరింటెండెంట్ శివకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## చంద్రబాబు స్వార్థం కోసమే మెడికల్ కళాశాలలు ప్రవేటీకరణ

### వైఎస్సార్సీపీ ఎస్ఈసీ సభ్యుడు కొడవలూరు దామోదర్ రెడ్డి

**వాకాడు, మేజర్‌న్యూస్:** పేదలకు ఉన్నత చదువులు, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన హయాంలో రాష్ట్రానికి తీసికొచ్చిన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రవేటీకరణ చేయడం దుర్మార్గమని వైఎస్సార్సీపీ ఎస్ఈసీ సభ్యుడు కొడవలూరు దామోదర్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం వాకాడులో ఆయనతో పాటు వైసీపీ మండల కన్వీనర్ ఏనుగు



సుధాకర్నాయుడు మండల నాయకులతో కలసి ఈనెల 28న వైఎస్సార్సీపీ తలపెట్టిన మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వెతిరేక ప్రజా ఉద్యమం పోస్టర్ను ఆవిష్యరించారు. భక్తవత్సలరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకే సారి 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టి ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. వైఎస్సార్సీపీ హాయాంలోనే రాష్టంలో 7 మెడికల్ కాళాశాలల భవన నిర్మాణాలు పూర్తియ్యాయన్నారు. కొన్ని కళాశాలలపై గుత్తాధిపత్యం కోసం తన బినామీలకు కట్టబెట్టేందుకు చంద్రబాబు కుట్రచేస్తున్నారని ఆయన విమర్శించారు. గూడూరు నియోజకవర్గం సమన్వయకర్త మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఉద్యమం కార్యక్రమంలో నాయకుడు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాకాటి జనార్ధన్ రెడ్డి, నల్లారెడ్డి మధు రెడ్డి, గూడూరు వెంకటేశ్వర్లురెడ్డి, వాకాటి రవి, నెల్లూరు పెంచలరెడ్డి, సురేంద్రరెడ్డి, గూడూరు సుధాకర్రెడ్డి, బాలకృష్ణయ్య, బందిలి వెంకటయ్య, రియాజ్, కృష్ణయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్‌ల రేషనలైజేషన్‌కు ప్రతిపాదనలు సిద్ధం

**– భారత ఎన్నికల సంఘం ఆదేశాలతో వేగవంతంగా క్లెయిమ్‌ల పరిష్కారం**
**– డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు క్లెయిమ్‌ల పరిష్కారం వేగవంతంగా చేయడం జరుగుతున్నదని డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయం లోని డిఆర్ఓ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో డి ఆర్ ఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ –2026 లో భాగంగా పోలింగ్ స్టేషన్ ల రేషనలైజేషన్ కు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1776 పోలింగ్ స్టేషన్ లు ఉండగా వీటిలో 8 పోలింగ్ స్టేషన్ లను పాత భవనాలు, కూలిపోయిన భవనాల నుండి కొత్త భవనాలకు మార్పు చేయగా మరో 68 పోలింగ్ స్టేషన్ ల పేర్ల మార్పు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1500 మందికి మించి ఉన్న పోలింగ్ స్టేషన్ ల పరిధిలో అదనంగా పోలింగ్ స్టేషన్ ల



ఏర్పాటు చేయడం జరిగిందని, భౌగోళిక పరిస్థితులు దృష్టి కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై చర్చించారువీటికి సంబంధించి 203 కొత్త పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనితో మొత్తం 1,979 పోలింగ్ స్టేషన్ లకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రస్తుతం 15,74,277 మంది ఓటర్లు ఉండగా ఇందులో 77,4244 మంది పురుషులు, 79,9961 మంది మహిళలు, 72 మంది హిజ్రాలు ఉన్నారని తెలిపారు. క్లెయిమ్ ల పరిష్కారానికి సంబంధించి ఈసిఐ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న నేపథ్యంలో జనవరి 2025 నుండి ఇప్పటి వరకు 28364 క్లెయిమ్ లు అందగా ఈఆర్ఓ బిఎల్ఓ ల సమన్వయంతో 22,127 క్లెయిమ్ లు పరిష్కరించగా, 5694 క్లెయిమ్ లను తిరస్కరించామన్నారు. 2025 మూడవ త్రైమాసికం జూలై నుండి సెప్టెంబర్ 3,545 మంది ని కొత్తగా చేర్చడం జరిగిందని, మరణించిన, రెండవ సారి నమోదైన, శాశ్వతంగా వలస వెళ్ళిన 1,051 మందిని ఓటర్ల జాబితా నుండి తొలగించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో చిత్తూరు, నగరి, పలమనేరు, కుప్పం అర్ డి ఓలు శ్రీనివాసులు, అనుపమ, భవానీ, శ్రీనివాస్ రాజు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేంద్ర, టిడిపి పార్టీ ప్రతినిధి సురేంద్ర కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పరదేశి, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, వై ఎస్ ఆర్ సి పి ప్రతినిధి ఉదయ్ కుమార్, ఆం ఆద్మీ పార్టీ ప్రతినిధి బాలసుబ్రమణ్యం, బి ఎస్ పి ప్రతినిధి సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ సురక్ష యాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నకిలీ మద్యం నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను శ్రీకాళహస్తి ఎక్సైజ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వినియోగదారులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రజలు ఆరోగ్య భద్రత ప్రథమ కర్తవ్యంగా, నకిలీ మద్యం వ్యాపారులపై ఉక్కు పాదం మోపడానికి ఈ యాప్ శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ యాప్ ను విస్తృతంగా ప్రచారం చేసి ప్రతి ఒక్క వినియోగదారు దీనిని ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగింది. ప్రజలు కూడా అక్రమ కార్యకలాపాలను అరికట్టడంలో ప్రభుత్వానికి సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ శశిధర్ శనివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక రాహుకేతు పూజలు అనంతరం ఆయన స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మృత్యుంజయ మండపంలో ఆయనకు స్వామి అమ్మవార్ల చిత్రపటం, వేదపండితుల ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో ఏఈఓ మోహన్, ఏపీఆర్వో రవి, ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి పాల్గొన్నారు.





## సీఎం చంద్రబాబుని కలిసిన ఆస్టర్ డీఎం హెల్త్ కేర్ సంస్థ స్థాపకుడు చైర్మన్ డా.ఆజాద్ మూపెన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆస్టర్ డీఎం హెల్త్ కేర్ సంస్థ స్థాపకుడు చైర్మన్ డాక్టర్ ఆజాద్ మూపెన్, అలాగే డెప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అలీషా మూపెన్ సీఎం చంద్రబాబు నాయుడుని దుబాయ్‌లో సీఎం ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్ సంస్థ పెట్టుబడి ప్రణాళికలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోగ్య సేవల అభివృద్ధి అవకాశాలు పై సవివరంగా చర్చ జరిగింది. రాష్ట్ర ప్రజలకు అధునాతన వైద్య సదుపాయాలను అందించేందుకు, అలాగే ప్రైవేట్ రంగం భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు అనుకూల మార్గాలను ఈ సమావేశంలో పరిశీలించారు.

# ప్రెస్ మీట్‌లో చీప్‌గా మాట్లాడిన జగన్

**– చిత్తూరు టిడిపి నాయకులు ఫైర్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** లండన్ నుండి సరాసరి తాడేపల్లి ప్యాలెస్ కొచ్చి మద్యం మత్తులో ప్రెస్ మీట్ పెట్టి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పైన, బాలకృష్ణ పైన, స్పీకర్ పైన అవాకులు చవాకులు మాట్లాడిపోయాడు. ముఖ్యంగా మా పార్టీ నాయకుడు శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ మద్యం సేవించి అసెంబ్లీకి వచ్చారని, నోటికి వచ్చినట్టు మాట్లాడటం అతని యొక్క పైశాచికత్వానికి నిదర్శనం. మద్యం మత్తులో ఏం మాట్లాడుతున్నాడో దిక్కు తెలియకుండా పిచ్చివాగుడు ఆగిపోయాడు. బాలకృష్ణ మద్యం తాగుతున్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ఏమైనా సోడా కలిపారా? అని టిడిపి నాయకులుగా ప్రశ్నిస్తున్నాం!? సాక్షాత్తు స్పీకర్ వ్యవస్థని కించపరిచే విధంగా స్పీకర్‌కి బుద్ధుందా? అని మాట్లాడుతున్నారు... ముఖ్యంగా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇటువంటి మాటలు, పదజాలాల వాడటం చూస్తుంటే జగన్ మద్యం మత్తులో మాట్లాడుతున్నట్టు అనిపించింది. తన తల్లిని చెల్లిని కూడా ఇంటి నుండి తరిమేసినటువంటి వ్యక్తి సిగ్గు లజ్జ గురించి మాట్లాడుతా ఉండడం దురదృష్టకరం. కనీసం అవగాహన లేని పరిజ్ఞానం లేనటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ఆదానీ డేటా సెంటర్‌కి, గూగుల్ డేటా సెంటర్ కి తేడా తెలియనటువంటి.. వ్యక్తి చేతులు



ఊపుతూ ఏదో గూగుల్ అంటే, ఒక గోడౌన్ అని చెప్పినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. ఇటువంటి వ్యక్తి వలన రాష్ట్రం యొక్క ప్రతిష్ట, పరువు దిగజారిపోతుంది ఈసారి నోటికి వచ్చినట్లు మాట్లాడితే జగన్మోహన్ రెడ్డికి తగిన విధంగా గుణపాఠం చెప్తామని టిడిపి నాయకులు హెచ్చరించారు. తక్షణం స్పీకర్ జగన్మోహన్ రెడ్డి యొక్క సభ్యత్వాన్ని రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టిడిపి వాణిజ్యవిభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, చిత్తూరు వాణిజ్య విభాగం చిత్తూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు గోపాల్, బీసీ సెల్ పూతలపట్టు నియోజకవర్గం అధ్యక్షుడు ధరణి ప్రకాష్, తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి వినోద్ కుమార్, చిత్తూరు ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గోడ కూలి పారిశుద్ధ్య కార్మికుడు దుర్మరణం

**– ప్రభుత్వం తరఫున 5 లక్షలు, పార్టీ తరఫున 3 లక్షలు ఎక్స్ గ్రేషియా**
**– సంతాపం వ్యక్తం చేసిన అధికార, నాయకులు**

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తు గోడ కూలి ఓ పారిశుద్ధ్య కార్మికుడు దుర్మరణం పాలైన సంఘటన కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద శనివారం చోటుచేసుకుంది. ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా.. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత కుప్పం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. మున్సిపాలిటీని సైతం స్వచ్ఛభారత్ కింద తీసుకొని ఆదర్శంగా చేయాలని ఉద్దేశంతో మున్సిపాలిటీ అధికారులు అదనపు కార్మికులను ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి వాడుకుంటున్నారు. ఈ క్రమంలో నెల్లూరుకు చెందిన 15 మంది పారిశుద్ధ్య కార్మికులను మున్సిపాలిటీ కుప్పానికి తెప్పించుకుంది. వీరితో పారిశుద్ధ్యం పనులు చేయించుకుంటుంది. సురేష్, హాజరత్ అయ్యా, శివయ్య, వెంకటేశు ఈ నలుగురను బస్టాండ్ వద్ద కాలువలో పారిశుద్ధ్య పనులకు మున్సిపాలిటీ అధికారులు శనివారం పంపారు. ఉదయం కాలువను శుభ్రం చేస్తుండగా ఆనుకొని ఉన్న గోడ గత పది రోజులుగా కురిసిన వర్షాలకు తడిసి తేమగా ఉంది. ఈ నలుగురు కార్మికులు కాలవన శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు గోడ ఉన్నపలంగా కార్మికులపై విరిగిపడింది. గాయపడ్డ ఈ నలుగురును మున్సిపాలిటీ అధికారులు హుటాహుటిన కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శివయ్య (45) మృత్యువాత పడ్డాడు. మృతుడు శివయ్య ది నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ అని తెలిసింది. మిగిలిన ముగ్గురు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు.





**బాధితుడికి 8 లక్షలు ఎక్స్ గ్రేసియా:** నెల్లూరుకు చెందిన పారిశుద్ధ్య కార్మికుడు శివయ్య గోడకూలి ప్రమాదంలో మృతి చెందడంతో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆయన్ను ఆసుపత్రిలో పరామర్శించారు. అప్పటికే ఆయన మృతి చెందడంతో సానుభూతి వ్యక్తం చేసి ప్రభుత్వం నుంచి 5 లక్షల రూపాయలు



శివయ్య కుటుంబానికి ఎక్స్ గ్రేసియా ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ తరుపున 3 లక్షలు రూపాయలు మొత్తము 8 లక్షలు ప్రకటించారు. సీఎం సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేసినట్లు ఆయన చెప్పారు. అనంతరం కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆసుపత్రిలో శతగాత్రులను పరామర్శించారు. సమాచారం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు విజయవాడ నుంచి హుటా హుటిన శనివారం సాయంత్రం కుప్పముకు చేరుకుని బాధితులను పరామర్శించారు. శతగాత్రులకు వైద్య ఖర్చులకు అయ్యే మొత్తం డబ్బును మున్సిపాలిటీ భరించునున్నట్లు కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, మునిసిపల్ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, సురేష్ కుమార్, ఎం.ఆర్ సురేష్ , రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, ఆర్ ఆర్ రవి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## పట్టు రైతుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తాం

### – ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలోని పట్టు (మలబరి) సాగు చేసే రైతుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చెప్పారు. శనివారం కుప్పం పట్టణంలోని వాణి మహాల్లో సెరికల్చర్ రైతులతో కుప్పం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో కుప్పం నియోజకవర్గంలో 15 వేలఎకరాల్లో మలబరి సాగు ఉండేదని ప్రస్తుతం 6690 ఎకరాలకు పడిపోయిందని మలబరికి పూర్వ వైభవం తెచ్చేందుకు అన్ని విధాలుగా రైతులకు సహకరిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం వి 1 రకం సాగు చేసే రైతులకు కిలో 50 రూపాయలు చొప్పున ప్రోత్సాహకాలు అందిస్తుందని దీనిని మరింత పెంచేందుకు వారి సమస్యలను పరిష్కరించేందుకు సీఎం దృష్టికి నివేదికను తీసుకెళ్ళనున్నట్లు ఆయన చెప్పారు. రైతులు ఎక్కడ అధైర్య పడకుండా పట్టు సాగులో ముందుకు పోవాలని సూచించారు. ఇప్పటికే నియోజకవర్గంలోని చెరువులను హంద్రీనివాజలాలతో నింపే కార్యక్రమం చేపట్టామని నీటి సమస్యకు కూడా ఎక్కడ వేదవ వద్దని రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక లబ్ధి పొందాలని కోరారు. రైతులు రీలింగ్ చేపట్టి కార్మికుల నుంచి ఎదురైన ప్రశ్నలకు పట్టు పరిశ్రమ అధికారులు సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం, కుప్పం కూడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు, మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.



## శాస్త్రోక్తంగా నాగుల చవితి పూజలు

**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం నాగుల చవితి వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. తిరుమన్జన గోపురం సమీపంలో ఉన్న స్వామివారి రుద్ర పాదాలు, నాగ దేవతల శిలలకు ఆలయ ప్రధాన అర్చకులు కరుణాకరణ్ గురుకుల్ అభిషే కాలు నిర్వహించారు. అనంతరం పూజలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, పురోహితులు అర్ధగిరి స్వామి, భక్తులు పాల్గొన్నారు.



## పులితివారిపల్లి బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన వలన కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో చంద్రగిరి మండలం పరిధిలోని ఐతేపల్లి – రంగంపేట రోడ్డు మార్గంలోని పులితివారిపల్లి బ్రిడ్జిని శనివారం ఎమ్మెల్యే పులివర్తి నాని పరిశీలించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉదృతంగా స్వర్ణముఖి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. గత కొన్నేళ్లుగా అయితే పల్లి రంగంపేట రోడ్డులోని పులిత్తివారిపల్లి బ్రిడ్జి మరమ్మతులు అధికారులు చేపట్టలేదు అధికారులు చేపట్టలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సుమారు 14.60 కోట్ల రూపాయలతో నూతన బ్రిడ్జి ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు





పంపించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. 2025 సంవత్సరంలో నిర్వహించిన అసెంబ్లీ సమావేశాలలో చంద్రగిరి నియోజకవర్గంలోని శిథిలావస్తుకు చేరుకున్న బ్రిడ్జిలను స్థానంలో నూతన బ్రిడ్జిలో ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యే కోరిన విషయం విధితమే. ఎమ్మెల్యే విజ్ఞప్తికి సానుకూలంగా మంత్రి స్పందించి త్వరలోనే నిధులు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రానున్న 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో పులితివారిపల్లి బ్రిడ్జి వద్ద జెసిబి ద్వారా అధికారులు పూడికలు తీశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నాని అధికారులకు ఆదేశించారు.

## తిరుపతిని" గ్రేటర్ సిటీ"గా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### –డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ



**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్ :** తిరుపతి నగరాన్ని "గ్రేటర్ సిటీ"గా చేయాలన్నదే ప్రస్తుత కూటమి ప్రభుత్వం యొక్క ఏకైక లక్ష్యం అని, దీనికి అనుగుణంగా కౌన్సిల్లో కూడా కార్పొరేటర్లందరూ ఒక్కతాటిపై నిలబడి మద్దతు పలికామని నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ,కార్పొరేటర్ నరసింహాచారి స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు తిరుపతి నగరాన్ని గ్రేటర్ సిటీగా చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అభినందనలు తెలియజేస్తూ వీరు కార్పొరేషన్ కార్పొరేటర్లతో కలిసి "థాంక్యూ సీఎం సార్" అనే ప్లకార్డులను ప్రదర్శిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తిరుపతి నగరవాసుల చిరకాల కల,అలాగే నగర అభివృద్ధికి తొలి అడుగు అని అన్నారు. తిరుపతి వాసిగా,ఈ జిల్లాకు చెందిన వ్యక్తిగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతిని మహానగరంగా చేయాలని కంకణం కట్టుకున్నారని అన్నారు. నిన్నటి రోజు కౌన్సిల్లో జరిగిన సమావేశంలో కూడా తమ ప్రతిపాదనకు మద్దతు తెలిపిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగానే సత్యప్రసాద్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తిరుపతిని గ్రేటర్ సిటీగా మార్చడం వల్ల కేంద్రం నుంచి పెద్ద మొత్తంలో రాష్ట్రానికి నిధులు వస్తాయని,తద్వారా తిరుపతి నగర పరిధి భవిష్య త్తులో 10 రెట్లు పెరుగుతుందన్నారు. కార్పొరేషన్ ద్వారా గ్రామాలకు సైతం నిధులు వెచ్చించి ఆ గ్రామాలను అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. గ్రేటర్ సిటీ ప్రతిపాదనకు కూటమి తరపు కార్పొరేటర్లు అభ్యంతరం తెలిపినట్లు కొన్ని వార్తాపత్రికల్లో వచ్చిన మాట అవాస్తవమన్నారు. తామందరూ స్థానిక శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులుతో ఈ విషయంపై చర్చించి తిరుపతి నగర అభివృద్ధిని కాంక్షించాము కాబట్టే ఆ ప్రతిపాదనకు మద్దతు పలకడం జరిగిందని ఆయన వివరించారు. తిరుపతిని గ్రేటర్ సిటీగా మార్చడానికి వారు తీసుకున్న నిర్ణయానికి తిరుపతి నగర ప్రజల తరపున,కార్పొరేటర్లు అందరి తరపున తాము ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, దూది కుమారి, రవీంద్ర, కల్పన, శైలజ,అన్నా అనిత యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## రేపు జాబ్ మేళా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సీఐఐ గ్లోబల్ ట్రెండ్స్ హెచ్ఆర్ ఆన్లైన్ సంస్థ, తిరుపతి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 27న సోమవారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాకు హాజరై అభ్యర్థులు 18 నుంచి 25 సంవత్సరాల వయసు గల వారు అర్హులన్నారు. పూర్తి వివరాలకు 9440133535, 8074424827 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి వినియోగించుకోవాలని కోరారు.

## ఉదృతంగా సాగుతున్న స్వర్ణముఖి

### – మూడు గ్రామాలకు రాకపోకలు బంద్



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చంద్రగిరి మండలంలో స్వర్ణముఖి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని నాగయ్యగారి పల్లె వద్ద కల్వర్టు కుంగిపోవడంతో ఆ దారిలో రాకపోకలు నిలిచిపోయాయి. పనపాకం పంచాయతీ రవణప్పగారిపల్లె వద్ద స్వర్ణముఖి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆ గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఐతేపల్లె, కొటాల మార్గమధ్యంలో పులిత్తివారిపల్లి గ్రామం వద్ద ఉన్న స్వర్ణముఖి నది ఉధృతంగా ప్రవహించడం, రహదారిపై వరద నీరు వస్తుండటంతో పోలీసులు ఆ మార్గంలో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. అదేవిధంగా ఎ.రంగంపేట సమీపంలోని కళ్యాణీ డ్యామ్ నీటి మట్టం పెరుగుతోంది. మూడు రోజులుగా కురిసిన వర్షానికి శేషాచలం అడవి, వాగుల నుంచి వరద నీరు ఉధృతంగా



వస్తుండటంతో నీటి మట్టం పెరుగుతోంది. తుపాన్ కి ముందు కళ్యాణీ డ్యామ్లో 836 అడుగుల నీటిమట్టం ఉండగా బుధవారం రాత్రికి 851 చేరింది. గురువారం సాయంత్రానికి 856 అడుగులు, శుక్రవారం రాత్రికి 860 అడుగులు, శనివారం రాత్రికి 864 అడుగులకు వరకు చేరిందని కళ్యాణీ డ్యామ్ అధికారులు తెలిపారు.

## ముడియూరు విద్యుత్ సబ్ స్టేషన్‌కు టెండర్లు పిలవండి : ఎమ్మెల్యే ఆదిమూలం

### – చమర్తి కండ్రిగ సబ్ స్టేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### – విద్యుత్ శాఖ సీఎండీ శివశంకర్‌ను కోరిన ఎమ్మెల్యే



**సత్యవేడు, మేజర్ న్యూస్:** పిచ్చాటూరు మండలం ముడియూరు లో ప్రభుత్వం మంజూరు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్‌కు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విద్యుత్ శాఖ సీఎండీ శివశంకర్‌ను కోరారు. శనివారం తిరుపతి లోని ఏపీ ఎస్పీడిసీఎల్ సీఎండీ కార్యాలయానికి ఎమ్మెల్యే ఆదిమూలం చేరుకుని సీఎండీని కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు మండలం చమర్తి కండ్రిగలో చివరి దశ నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్‌ను త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని ఆయన కోరారు. అలాగే సత్యవేడు నియోజకవర్గంలోని 7 మండలాలకు సంబంధించిన విద్యుత్ సమస్యలను, రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే, సిఎండి కి విజ్ఞప్తి చేశారు. తన వినతులకు విద్యుత్ శాఖ సీఎండీ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు పంపిణీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పట్టు పరిశ్రమ శాఖ ద్వారా వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి రైతు సేవా కేంద్రంలో రైతులకు శనివారం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశా రు. పవర్ స్ప్రేయర్‌లు, బ్యాటరీ స్ప్రే యర్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి, స్థానిక సర్పంచ్ శశిఆనంద్ రెడ్డి, ఎంపీటీసీ హరి విజయ శేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, బి ఎం రవి, వరప్రసాద్, సిరికల్చర్ అధికారి గణేష్, టెక్నికల్ అధికారి రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వర్ రెడ్డి, ఇంద్రజ, రైతులు పాల్గొన్నారు.

## నాగాలమ్మ ఆలయంలో నాగుల చవితి వేడుకలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఆర్ కె వి పేట పంచాయతీ పరిధిలో ఉన్న పరుగు వద్ద ఉన్న నాగలమ్మ ఆలయంలో నాగల చవితి వేడుకలు శనివారం ఘనంగా జరిగింది. మండలంలో ఉన్న అన్ని ఆలయాల్లో నాగుల చవితి వేడుక ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పుట్ట వద్ద వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం దర్శించిన భక్తులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం వద్ద విద్యుత్ దీపాలకన ఏర్పాటు చేశారు.

## కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక ఆలయాలు దర్శనాలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఆర్టిసి డిపో నుండి కార్తిక మాసం సందర్భంగా ప్రత్యేక ఆలయాలు దర్శనాలు కొరకు ఎక్స్ప్రెస్ సర్వీసులు నడుపుతున్నట్లు శ్రీకాళహస్తి డిపో మేనేజర్ ఎం రేవతి తెలిపారు. 27-10-2025 తేదీ సోమవారం రోజున ఉదయం 05:00 గంటలకు శ్రీకాళహస్తి బస్టాండ్ నుండి ఎక్స్ ప్రెస్ బస్సులు బయలుదేరి గుడిమల్లం, అప్పలాయగుంట, వకుల మాత టెంపుల్, ముక్కోటి, తలకోన కు వెళ్లి తిరిగి సాయంత్రం 05:00 గంటలకు శ్రీకాళహస్తి చేరుతుంది. రాను పోను టికెట్ ధర 450 రూపాయలు ఉంటుందని తెలిపారు. ఒకే రోజు 5 ప్రసిద్ధ దేవాలయాలు దర్శించడమే కాకుండా దీపారాధన చేసుకునే అవకాశం కల్పించబడినదని డిపో మేనేజర్ తెలియజేశారు. ఈ అవకాశంను మహిళలు , ప్రజలందరూ ఉపయోగించుకుని ఆర్టీసీని ఆదరించవలసిందిగా కోరారు.

## క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రాబోయే నాలుగు రోజుల్లో తీవ్రమైన వర్షాలు వచ్చే అవకాశం ఉందని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అందరు అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని మండల తాహసిల్దార్ హనుమంతు, ఎంపీడీఓ బాలాజీ, స్టేషన్ హౌస్ ఆఫీసర్ చంద్రబాబు, డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్ని శాఖల అధికారులు సిబ్బందితో వారు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.పిల్లలు చెరువులు బావులు కుంటల వద్దకు వెళ్లకుండా చూడాలని, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు వహించాలని, అంటువ్యాధుల ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనన్నారు. ప్రజలు రేకుల షెడ్లు కింద గాని చెట్ల కింద గాని ఉండరాదని, అనవసరంగా ప్రయాణాలు చేయరాదని, పశువులను కూడా బయట తరలించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,అందరూ అధికారులు సిబ్బంది సమన్వయంతో వ్యవహరించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



**ఎస్‌ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టివానత్తం గ్రామపంచాయతీ లో ఉన్న నాగాలమ్మ గుడిలో శనివారం నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేక కార్యక్రమాలు చేసి ప్రత్యేకంగా అలంకరణ చేశారు అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి పుట్టలో పాలు పోసి మహిళలు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఎగువ శెట్టి వానత్తం దిగువ శెట్టి వానత్తం పెరుమాళ్ రెడ్డి ఇల్లు రామిరెడ్డి ఇండ్లు ఎగువ తాటిమాకులపల్లి దిగుతాటిమాకులపల్లి రామ్‌రెడ్డి ఇల్లు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జనసేన నాయకులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** వన దుర్గపురం గ్రామపంచాయతీ చలమరాజు ఇండ్లు.గత ఐదు రోజులుగా కురిసిన వర్షానికి గుణశేఖర్ రాజు వరి పంట నీళ్లలో మునిగిపోయింది.ఆ రైతును పరామర్శించి వరి పంటను పరిశీలించి,కూటమి ప్రభుత్వం తరపున నష్టపరిహారం వచ్చే విధంగా చేస్తామని, ఈ విషయాన్ని ప్రభుత్వ విప్, కూటమి ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న.ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మాదాసి వెంకటేష్ , పాలసముద్రం మండల ఉపాధ్యక్షులు జావాద్ అలీ, జాఫర్ భాషా, కణాయరం పాల్గొన్నారు.




## రొమ్ము క్యాన్సర్ పై ప్రత్యేక అవగాహన సదస్సు

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి జూ పార్క్ రోడ్డు లోని శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్స్ సెంటర్ హాస్పిటల్లో రొమ్ము క్యాన్సర్కు సంబంధించిన ప్రత్యేక అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సదస్సుకు వివిధ కళాశాల నుండి విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై వారి కళాశాలల తరపున చిత్రలేఖనం ద్వారా పోస్టల్ ప్రజెంటేషన్ను ఇచ్చారు. అలాగే వివిధ కళాశాలలకు సంబంధించి రొమ్ము క్యాన్సర్ పై క్విజ్ ప్రోగ్రాం నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు హాస్పిటల్ యాజమాన్యం ప్రత్యేక మెమొంటోతో సత్కరించి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సదస్సుకు కళాశాల విద్యార్థులతో పాటు వివిధ హాస్పిటలకు సంబంధించిన వైద్యులు హాజరై విద్యార్థులతో మమేకమై వారికి రొమ్ము క్యాన్సర్కు సంబంధించిన లక్షణాలను అలాగే మొదటి దశలో క్యాన్సర్ వ్యాధిని ఎలా గుర్తించాలో దాని నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలో సూచించారు.. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు తాము రూపొందించిన పలు పోస్టర్లను ప్రదర్శించి వాటి గురించి విపులంగా సదస్సుకు హాజరైన వైద్యులకు వివరించారు.

## భక్తిశ్రద్ధలతో నాగల చవితి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలం లోని గ్రామాల్లో మహిళలు శనివారం నాగల చవితి సందర్భంగా భక్తిశ్రద్ధలతో నాగదేవత లకు ప్రత్యేక పూజలు చేశారు. దీపావళి పండుగ నుంచి వచ్చే ఐదవ రోజు చవితి రోజు నాగల చవితి పండుగ చేయడం పురాణ ఆనవాయితీ, ప్రతి ఒక్క మహిళ తమ సౌభాగ్యం, కుటుంబ క్షేమం, వంశాభివృద్ధి కోసం భక్తిశ్రద్ధలతో త్రిమూర్తులలో ఒకరైన మహావిష్ణువుకి వాసుకి దేవతక, శివుడి మెడలో నాగేంద్ర దేవుడుగా, నాగదేవతంలో విశిష్టుడైన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి రూపమైన రోజుగా నాగల చవితి రోజున మహిళలు పూజలు చేసి పండ్లు పరమాన్నాలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు.



## 20 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామపంచాయతీకి చెందిన 20 కుటుంబాలు శనివారం మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు. వారికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం,ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి పట్ల, సంక్షేమ పాలన పట్ల ఆకర్షితులై వచ్చామని వారు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ లకు,కుల,మత వర్గాలకు అతీతంగా అభివృద్ధి వైపు, ప్రజలు అందరూ కలిసి రావాలని, 75 సంవత్సరాల వయస్సులోను, నవ యువకుడిలా రాష్ట్ర అభివృద్ధికి, కుప్పం అభివృద్ధి కి అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడు కృషిని, అందరూ గుర్తించాలని, అన్ని గ్రామాలు ఈ సంక్షేమ, అభివృద్ధి ప్రభుత్వం పట్ల ఏకపక్షంగా నిలబడాలని, తమ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవడంతో బాటు,తమ బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం, కడా సలహా మండలి సభ్యులు రామచంద్ర, కనీసం వేతనాల డైరెక్టర్ శరవణ, సింగిల్ విండో ప్రెసిడెంట్ క్రిష్ణమూర్తి, డైరెక్టర్ అన్నాదొరై, నాయకులు ఏవి రవి ,బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు లీలా వెంకటేష్, హైదర్ వలీ, చలపతి, సర్పంచ్ జెకె సంతోష్ ,బాలక్రిష్ణ, కనక రాజు, మహేంద్ర, శ్రీనివాసులు,మణి, రమేష్ ,వల్లియప్ప,వెడి, దామోదర్, సుబ్రమణ్యం, శరవణ, క్రిష్ణమూర్తి, రాధాకృష్ణమూర్తి, వెంకటాచలంగౌడు,చంద్ర,పంచాయతీ పార్టీ అధ్యక్షులు, బూత్,యూనిట్, ఇన్చార్జిలు మొదలైన వారు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు తనిఖీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలం లోని కోగిలేరు గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న ఫీడర్ ఛానల్ పనులను ఎంపీడీవో బాలాజీ శనివారం తనిఖీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ భార్గవి పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి

**పెళ్ళకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో నాగులచవితి పండుగ వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని చిల్లకూరు,చెన్నప్ప నాయుడు పేట, చెంబేడు, నెలబల్లి,పునబాక, పుల్లూరు తదితర గ్రామాల్లో ఉన్న నాగుల పుట్టలకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.భక్తులు నాగేంద్రుడిని దర్శించుకుని, గ్రామ సమీప పొలాల వద్ద పుట్టలకు కుటుంబాలతో వెళ్లి పూజలు నిర్వహించారు. బెల్లం, తాటిగుజ్జు, పాలు, సిమ్మిడి, గుడ్లు, అరటిపండ్లు నాగదేవతకు నైవేద్యంగా సమర్పించారు. పుట్టల వద్ద చిన్నారులకు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



## అసత్య ప్రచారాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి!



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు సివి.రెడ్డి, మండల టిడిపి నాయకులు మాధవరెడ్డి ఏఎంసీచైర్మన్ సమీపతి యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్, సయ్యద్ సుహేల్ భాష శనివారం మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పై పేస్ బుక్ లో వచ్చిన అసత్య వార్తలను ఖండించారు. వారు మాట్లాడుతూ కొంతమంది వ్యక్తిగతంగా కక్ష పెట్టుకుని అబాండాలు మోపుతున్నారని, గత 30 ఏళ్లుగా టిడిపి పార్టీని అంటిపెట్టుకొని పార్టీలో కొనసాగుతూ రాజకీయంగా ఎదుగుతున్నారని, మా నాయకుడుచల్లా బాబు పై తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కొంతమంది నాయకులు వైసీపీ వాళ్లతో కుమ్మక్కై ఇవి చేస్తున్నారని మా చల్లా బాబు మచ్చలేని వ్యక్తి అన్నారు. మా నాయకుడి అభివృద్ధిని ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అటువంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో జనసేన జిల్లా ప్రోగ్రాం సెక్రటరీ చైతన్య రాయల్, గాజుల నరేష్, మోపురిమోహన్, క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్, షామీర్, కంగా నెల్లూరు రమణ, మాధవ,ప్రసాద్, రాంబాబు, మహేంద్ర, హరి, కోళ్లవెంకటరమణ ,శ్రీనివాసులు, పి వెంకట రమణ ఈడిగపల్లి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 27న ప్రత్యేక ఆధార్ క్యాంపులు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలో ఈనెల 27వ తేదీన ప్రత్యేక ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్టు స్థానిక మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమ రావు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే విద్యార్థుల సౌకర్యార్థం పట్టణ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, మదనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపు సోమవారం జరుగుతుందన్నారు. ఆయా పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఆధార్ కార్డు లేని వారు కొత్తగా నమోదు చేసుకోవచ్చున్నారు.

## త్రుటిలో తప్పిన మరో ప్రమాదం




**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి కొత్తూరు వద్ద త్రుటిలో మరో ప్రమాదం తప్పింది. జాతీయ రహదారి వద్ద శనివారం తెల్లవారు జామున సమయంలో వేగంగా వస్తున్న ఎక్స్ప్రెస్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు సైడ్ ఐరన్ భారీకేడ్లలను ఢీకొట్టింది. ముందు వెళ్తున్న లారీని అధిగమించబోయి బారికేడ్లలను ఢీకొట్టింది. రాజమండ్రి నుండి బెంగళూరు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది.బస్సులో ఇద్దరు డ్రైవర్లు 34 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

## నగర పాలక వాహనాలకు ఆయుధ పూజ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ వాహనాల షెడ్డులో శనివారం ఉదయం ఆయుధ పూజ నిర్వహించారు. మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా.పి.లోకేష్ చెత్త తరలించే వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డ్రైవర్లను సత్కరించి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పారిశుద్ధ్య వాహనాల డ్రైవర్లు తగిన జాగ్రత్తలతో విధులు నిర్వహించాలని, నగర పాలక సంస్థ వాహనాలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు, వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.



## యువజన వారోత్సవాలు వాయిదా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారీ వర్షాల నేపథ్యంలో వివేకానంద జయంతి సందర్భంగా ఎమరాల్డ్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 28న సెట్విన్ నిర్వహించాల్సిన జిల్లాస్థాయి యువజన వారోత్సవాల పోటీలు వాయిదా వేసినట్లు సెట్విన్ సీఈఓ డాక్టర్ పి యశ్వంత్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ మొదటి వారంలో యువజనోత్సవాలు నిర్వహిస్తామని, కావున ఈ విషయాన్ని జిల్లాలోని యువతీ యువకులు కళాకారులు గమనించాలని కోరారు.

## నవోదయ సైనిక్ పరీక్షలపై ఉచిత అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వరదరాజ నగర్ లోని విశ్వం సైనిక్ నవోదయ పోటీ పరీక్షల కేంద్రంలో ఆదివారం ఉదయం 10గంటలకు నవోదయ సైనిక్ మోడల్ టెస్ట్ పై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్ విశ్వనాథ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 6వ, 9వ తరగతులలో ప్రవేశానికి జాతీయ స్థాయిలో జనవరి 2026లో నిర్వహించు ప్రవేశ పరీక్షపై విద్యార్థులకు అవగాహన కల్పించి, నమూనా పరీక్ష నిర్వహించడం జరుతుందని పేర్కొన్నారు. ఈ నమూనా పరీక్ష, అవగాహన సదస్సు ద్వారా విద్యార్థులు ప్రధాన పరీక్షకు సంసిద్ధం కావడంతో పాటు సబ్జెక్ట్ పరంగా లోపాలను సరిదద్దుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నమూనా పరీక్షకు విద్యార్థులకు ఎలాంటి ప్రవేశ రుసుము చెల్లించిన అవసరం లేదని, మరిన్ని వివరాల కోసం ఈ కింది 8688888802, 03, 9399976999 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## వన వేణుగోపాల స్వామికి పాలాభిషేకం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాలస్వామికి శనివారం పాలాభిషేకం చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం పూజలు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహక్కులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** గత వారం రోజులుగా కురుస్తున్న బారీ వర్షాల వలన కాళంగి నది , నెర్రి కాలువలతో పాటు సూళ్లూరుపేట, తడ మండాలలో ఉన్న చెరువులు, ఫుల్ కావడంతో ప్రమాద స్థాయికి చేరుకున్నాయని .అంతే కాకుండా మరో మూడు రోజులు బారీ వర్షాలు కురిసే అవకాశం ఉండంతో ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి క్రిష్ణ తెలిపారు. దీంతో ప్రజలు చేపల వేటకు గాని, పిల్లలు సరదా కోసం చెరువుల్లో , కాలువల్లో ఈతకు పోకుండ చూసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, కురుస్తున్న వర్షాలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు.



## ఇంటర్ కాలేజియేట్ క్రీడల తేదీలలో మార్పు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ పరిధిలో ఈనెల 27వ తేదీ నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ఇంటర్ కాలేజియేట్ క్రీడలను వాయిదా వేస్తున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం శివశంకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 నుంచి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో నవంబర్ ఒకటో తారీఖుకు వాయిదా వేస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రధనాంగా కోకో, వాలీబాల్, హ్యాండ్బాల్ క్రీడలు ఉన్నాయని వచ్చేనెల 1వ తారీఖున వాయిదా వేసిన క్రీడలను ఒకే రోజు నిర్వహిస్తామని తెలియజేశారు.

## యువతరంగ్లో ప్రతిభ చూపిన ఎస్‌జిఎస్ విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన యువతరంగ్–25లో ఎస్ జి ఎస్ విద్యార్థులు జానపద నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరచి ద్వితియ స్థానం సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను శనివారం ప్రిన్సిపల్ డాక్టర్ బి సత్యనారాయణ, అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ అకడమిక్ విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడలలో సైతం కళాశాల విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. క్రీయెటీవ్ కొరియోగ్రఫీలోనూ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూసి తృతీయ స్థానంలో నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె కొండలరావు, డాక్టర్ ఎన్ వినోద్, ఇ.విజయభాస్కర్, కే భాస్కర్, బి సులోచన రాణి, డాక్టర్ వెంకటేష్, కోటేశ్వరయ్య, అధ్యాపకలు పాల్గొన్నారు.



## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలలు ఎస్సై కె శ్రీకాంత్

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారి వల్లనే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఓజిలి ఎస్సై కె శ్రీకాంత్ హెచ్చరించారు. ఓజిలి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఐదు మందికి జరిమానా విధించినట్లు ఓజిలి ఎస్ఐ కె.శ్రీకాంత్ వెల్లడించారు.పట్టుబడిన వారిలో ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తంగా 50వేల రూపాయలను నాయుడుపేట న్యాయస్థానం న్యాయమూర్తి జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలియజేశారు. జరిమానా విధించబడిన వారిలో మరలా మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే జైలు శిక్ష విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో, లారీ , బైకులు, బస్సులు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని ఆయన డ్రైవర్లకు సూచించారు. డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని, ప్రమాదాల నివారణకు సహకరిస్తూ ప్రమాదరహిత ఓజిలి మండలంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని, రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించిన ఎస్.ఐ.ఓజిలి మండల పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీల్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవనిహెచ్చరించారు.



## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాగుల చవితి వేడుకలు (శనివారం) నాయుడుపేట పట్టణంలో ఘనంగా జరిగాయి. నాయుడుపేట పట్టణంలోని నాగమ్మ తల్లి పుట్ట వద్ద నాగుల చవితి సందర్భంగా శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగ దేవత పుట్ట వద్ద తెల్లవారు జామునుంచే భక్తుల సందడి కనిపించింది. పుట్టలో పాలు పోసి చల్లగా కాపాడాలంటూ వేడుకున్నారు. అధిక సంఖ్యలో స్థానికులు విచ్చేసి మొక్కిన మొక్కులు తీర్చుకొని వెళ్లారు. పుట్టల వద్దకు వెళ్లి నాగేంద్రునికి పువ్వులు, వస్త్రాలు, పాలు, గుడ్లు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.అలాగే ఇక్కడ మొక్కుకుని సంతానం కలిగిన దంపతులతో పాటుగా యువతి, యువకులు అధిక సంఖ్యలో రావడం విశేషం. చిన్నారులను పుట్ట వద్ద కూర్చోబెట్టి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.



## ఎస్వీయూలో రక్తదాన శిబిరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఎన్ఎస్ఎస్, సత్యసాయి సేవాట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీసత్య సాయి 100వ జయంతి సందర్భంగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. వర్సిటీలోని హెల్త్ సెంటర్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి రిజిస్ట్రా భూపతి నాయుడు పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దాతలు రక్తదానం చేయడం వలన అనేకమంది ప్రాణాలను కాపాడుతుందని, ప్రధానంగా శాస్త్ర చికిత్సలు, ప్రమాదాలు, దీర్ఘకాలిక అనారోగ్యాల ఎదుర్కొంటున్న రోగులకు ప్రాణబిక్షల ఉపయోగపడుతుందన్నారు. రక్తదానం చేయడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాదాపు 78 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సత్యసాయి ట్రస్ట్ వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ, సత్య సాయి ట్రస్ట్ ప్రతినిధులు అమర్నాధ్, ఫణి, వర ప్రసాద్, రామ్మోహన్, చక్రవర్తి, కృష్ణ కుమార్, పార్థసారథి, స్విమ్స్ డాక్టర్లు ప్రవీణ్, జయశ్రీ, సిబ్బంది. ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలానికి చెందిన వేదాంత చెల్లి నిశ్చితార్థ శుభకార్యానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా నాగుల చవితి పండుగ



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలో నాగుల చవితి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం నాగుల చవితిని పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున పుట్టల వద్ద నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి కోడిగుడ్లు,పాలను పోశారు.ప్రధానంగా నాగులను ఆరాధిస్తే మోక్షం లభిస్తుందని,జీవితంలో ఎదురయ్యే కష్టాల నుండి విముక్తి కలుగుతుందని ప్రతీతి.ఇందులో భాగంగానే నాగు పామును కూడా నాగరాజుగా, నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు.ఈ నేపథ్యంలోనే నాగుల చవితిని పురస్కరించుకుని మండలంలోని ప్రతి గ్రామంలో గుళ్ళలో ఉన్న పుట్టల వద్ద,ఊరి బయట ఉన్న పాము పుట్ట వద్దకు భక్తులు ఉదయం నుంచే చేరుకొని నాగదేవతకు పూజలు నిర్వహించారు.

## ఫ్రీ ఆర్డీ పెరేడ్ క్యాంపునకు విద్యార్థులు ఎంపిక




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ఫ్రీ ఆర్డి పెరేడ్ క్యాంప్‌కు పద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ క్యాంపు హేమచంద్రచార్య నార్త్ గుజరాత్ యూనివర్సిటీలో ఈనెల 31 నుంచి నవంబర్ 9 వరకు జరుగునుంది. దీనికి మహిళా వర్సిటీ నుంచి ఎన్ఎస్ఎస్ 4 నుంచి కే.గంగోత్రి, యూనిట్ 5 నుంచి డి జయశ్రీ ఎంపికైనట్లు విసి ప్రొఫెసర్ వి.ఉమ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను విసి, రిజిస్టర్ ఎన్ రజిని, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఐ.వి. లలిత కుమారి, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మాధవి అభినందించారు.

## తిరుమల జేఈవోతో ఎమ్మెల్యే బొజ్జల భేటీ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లు దర్శనార్థం తిరుమల జేఈవో వెంకయ్య చౌదరి విచ్చేశారు. వారిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శ్రీకాళహస్తిలో దేవాలయాలు అభివృద్ధికి సహకరించాలని విన్నవించడం జరిగింది. దేవాలయాలు అభివృద్ధిపై ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆయనకు స్వామివారి ప్రతిమ తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది.



## విజయ వాణి పబ్లిక్ స్కూల్‌కు ఎడ్యు ఐకాన్ అవార్డు



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు వివిధ పోటీల పరీక్షలు శిక్షణ ఇచ్చి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది వివిధ రంగాల్లో స్థిరపడేలా విశేషమైన కృషి చేసినందుకు మండలంలోని 49 కొత్తపల్లి మిట్ట విజయ వాణి పబ్లిక్ స్కూల్ కు ఎడ్యు ఐకాన్ అవార్డు వచ్చినట్లు కరస్పాండెంట్ వెంకటాద్రి నాయుడు తెలిపారు. విశాఖ ఎంపీ భరత్, మల్ల బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్ అధ్యక్షులు మల్లా రాము నాయుడు, మల్ల శ్రీవాణి, స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆన్ ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాల అధ్యక్షులు తులసి ప్రసాద్, ముని ఇంటర్నేషనల్ స్కూల్స్ నిషా అధ్యక్షుడు కోలా భూషణ్, వివిధ రాష్ట్రాల ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈ అవార్డు పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజని, పాఠశాల సిబ్బంది విద్యార్థులు అభినందనలు తెలిపారు.



## రొమ్ము క్యాన్సర్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు

**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి జూపార్క్ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్స్ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డా.ప్రశాంత్ పెనుమాడు ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్కు సంబంధించిన ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు వివిధ కళాశాల నుండి విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై వారి కళాశాలల తరఫున చిత్రలేఖనం ద్వారా పోస్టల్ ప్రజెంటేషన్ను ఇచ్చారు. అలాగే వివిధ కళాశాలలకు సంబంధించి రొమ్ము క్యాన్సర్ పై క్విజ్ ప్రోగ్రాం నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు హాస్పిటల్ యాజమాన్యం ప్రత్యేక మెమెొంటోతో సత్కరించి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సదస్సుకు కళాశాల విద్యార్థులతో పాటు వివిధ ఆసుపత్రులకు సంబంధించిన వైద్యులు హాజరై విద్యార్థులతో మమేకమై వారికి రొమ్ము క్యాన్సర్కు సంబంధించిన లక్షణాలను అలాగే మొదటి దశలో క్యాన్సర్‌వ్యాధిని ఎలా గుర్తించాలో దాని నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలో సూచించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు తాము రూపొందించిన పలు పోస్టర్లను ప్రదర్శించి వాటి గురించి విపులంగా వివరించారు. సదస్సుకు పెద్దసంఖ్యలో హాజరైన వైద్యులకు వివరించారు.

## పెద్దశేష వాహనంపై మలయప్పస్వామి దర్శనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారు పెద్ద శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటల నుండి స్వామి, అమ్మవార్లు తిరుమాడ వీధుల్లో దర్శనమివ్వగా పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించి నట్లు పురాణాలు చెబుతున్నాయి. శ్రీవేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రినిలయం అంటూ నిత్య పూజలు అందు కుంటున్నాడు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీవైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ విధంగా స్వామివారు దాసభక్తికి మారు రూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన శ్రీ ఆదిశేషుడిపై ఉభయ దేవేరులతో కలిసి ఊరేగుతూ భక్తులకు అభయ మివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని సాక్షాత్కరింపజేస్తున్నాడు.



అందుకే స్వామివారు బ్రహ్మోత్సవ వాహనసేవలలో కూడా తొలి ప్రాధా న్యత ఆదిశేషునికే ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో తిరుమల చినజీయర్ స్వామి, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు, వీజీవో సురేంద్ర, పేష్కార్ రామకృష్ణ పాల్గొన్నారు.





## నకిలీ మద్యం వ్యాపారం జగన్ ప్రభుత్వంలోనే

### అక్రమ మద్యం నివారణ.. ప్రజా భద్రత మా లక్ష్యం
### ఎమ్మెల్యే డాక్టర్ పాశిం

**గూడూరు, మేజర్‌న్యూస్:** మద్యం అక్రమ వ్యాపారంతోనే జగన్ ప్రభుత్వం పేద ప్రజల ఉసురు తీసిందని మరిచి ప్రభుత్వంపై అబాండాలు వేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ విమర్శించారు. ప్రజలకు మద్యంపై అవగాహన అక్రమ మద్యం నివారణ కోసం ప్రభుత్వం చేపట్టిన అవగామన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మద్యం దుకాణం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎపి ఎక్సైజ్ సురక్ష యాప్" ఉపయోగించి మద్యం నాణ్యత గురించి తెలుసుకుని కొనుగోలు చేయాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. తాడేపల్లి ప్యాలెస్‌లోనే కల్తీ మద్యం ఫార్ములా ఉందన్నారు. తమ అవినీతి, అక్రమాల



ను, పాపాలను ఎదుటి వారిపై నెట్టడంలో ఆ పార్టీ పని చేస్తోందన్నారు. గత ఐదేళ్లు లిక్కర్ మాఫియా నడిపి రూ.3500కోట్లు దోచుకున్న విషయాన్ని ప్రజల దృష్టి మళ్లించడానికి గత ప్రభుత్వం కుట్రలకు ప్లాన్ చేస్తుంద న్నారు. అందులో భాగంగానే చిత్తూరు జిల్లా ములకల చెరువు, ఇబ్రహీంపట్నం నకిలీమద్యం అంశం తీసుకొచ్చిం దన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశ్యంతోనే కుట్ర పూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తాడేపల్లి ప్యాలెస్‌లో తయారు చేశారన్నారు. జోగి రమేశ్ అనుచరుడు సురేష్ మొలకల చెరువు కల్తీ మద్యం తయారి కేంద్రం ఆచూకి ఎక్సైజ్ అధికారు లకు ఫోన్ చేసి చెప్పాడు? మీ కుట్రను కూటమి ప్రభుత్వానికి ఆపాదించేందుకు ప్రయత్నించారు. గత ప్రభుత్వంలో మద్యం తయారీ కంపెనీలన్నిం టినీ జగన్ గుప్పిట్లో పెట్టుకొని "జె" బ్రాండ్లు మాత్రమే తయారు చేశారు. దీని ద్వారా రాష్ట్రంలో 30వేల మంది ప్రాణాలు కొల్పోయారని 30 లక్షల మంది అనారోగ్యపాలైయ్యారని తెలిపారు. గత ఐదేళ్లు సరఫరా చేసి జె బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు, అమెరికా ల్యాబ్లు స్పష్టం చేశాయని పేర్కొన్నారు. ముడుపుల సొమ్ముతో మనీ లాండరింగ్ ద్వారా దుబాయ్ వంటి ఇతర దేశాల్లో వ్యాపారాలు, భూములు కొనుగోలు చేసినట్లు నిఘా వర్గాల విశ్లేషణలో బయటపడిందన్నారు. కల్తీ మద్యం గుర్తించేందుకు ఏపీ ఎక్సైజ్ సురక్ష అనే యాప్ అందు బాటులోకి తీసుకురావడం జరుగుతోందని దీని ద్వారా కల్తీ మద్యానికి చెక్ పెట్టడం జరుగుతోందన్నారు. మీ పాలనలో సంఘటనలపై విచారణ జరపకుండా కేసును తప్పుదారి పట్టించారు. ఈ విధంగా రాష్ట్రంలో అరాయ కంగా వ్యవహరించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడి ఇపుడు శ్రీరంగ నీతులు వల్లిస్తున్నారని ఆరోపించారు. ఈ అవగామన కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, పట్టాభిరెడ్డి, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్‌రహీమ్, మస్తాన్‌నాయుడు ,చంద్రమౌళినాయుడు, ఇజ్రాయల్‌కుమార్, గణపర్తి కిషోర్‌నాయుడు, గాయం రమణయ్య, వెంకటేశ్వర్లురాజు, పలగాటి భాస్కర్‌రెడ్డి, దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి(చిల్లకూరు), వినయ్‌కుమార్‌రెడ్డి, మునిశేఖర్, యశ్వంత్, కోట సతీష్‌యాదవ్, కుమార్ మేకల, రాపూరు సురేంద్ర, నెల్లటూరు చిరంజీవి అబ్కారీ శాఖ అధికారులు సిబ్బంది పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండండి

### లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### సాయం కొరకు టోల్ ఫ్రీ నంబర్లు 0877 - 2256776, 9000822909 సంప్రదించండి
### లోతట్టు ప్రాతాలు, అండర్ బ్రిడ్జిలను పరిశీలించిన కమిషనర్ ఎన్. మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో వర్షాలు కురుస్తున్న తరుణంలో తిరుపతి నగరంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా వెంటనే సాయం అందించేందుకు అన్ని విభాగాల అధికారులు అందుబాటు లో అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్, జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో



నగరంలోని అండర్ బ్రిడ్జిలతో పాటు మధురా నగర్ తదితర ప్రాంతాలను నగర పాలక సంస్థ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం అక్టోబర్ 26 నుండి 30వ తేదీ వరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఈ వర్షాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సాయం అందించేందుకు అందరు అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యాలయంలో 24గంటల పాటు టోల్ ఫ్రీ నంబర్లు 0877-2256776, 9000822909లో అందుబాటులో ఉంటారని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసామని, అక్కడే వసతి, ఆహారం పదారతాలు అందిస్తారాణి తెలిపారు. వర్షాల వలన త్రాగు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉంది కాబట్టి, నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించా లన్నారు. పరీక్షలు నిర్వహించి, క్లోరినేషన్ చేయాలనీ తెలిపారు. ఎక్కడైనా రోడ్లు గుంతలు పడితే, వెంటనే పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మురికినీటి డ్రైనేజీ కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి నీరు రోడ్లపైకి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మ్యానహోల్ ఓపెన్ చేసిన ప్రాంతాల్లోను, అండర్ బ్రిడ్జిల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పురాతన భవనాల్లో నివాసం ఉండొద్దని ప్రజలకు సూచించారు. నగరపాలక సిబ్బంది రైన్ కోట్లు, రేడియం స్టిక్కర్ జాకెట్లు ధరించి విధులు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని విబాగాల అధికారులు సమన్వయం చేసుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డిఈ రమణ ఉన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## శివాలయం ఆలయంలో నాగుల చవితి వేడుకలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలిసిన శ్రీశ్రీశ్రీ శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో నాగుల చవితి పండుగ సందర్భంగా కోగిలి అనిత చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యుల సూచనల మేరకు స్వామివారికి ఉదయం 7-00 గంటల నుండి అభిషేక పూజలు చేయడం జరిగినది. పూజలో పాల్గొన్న భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు. అభిషేక పూజలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, ఉపాధ్యక్షులు కృష్ణస్వామి రాజు, కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, కమిటీ సభ్యులు రమేష్ రెడ్డి, మునుస్వామి, దొరస్వామి రాజు, రిటైర్డ్ ఆర్ ఐ కుమారస్వామి సతీమణి జ్ఞానాంబ కుటుంబ సభ్యులు శ్రీ. జయలక్ష్మి, సత్యనారాయణ కృష్ణప్రియ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గిరిజనులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని ముళ్ళపూడి ఎస్టీ కాలనీ వాసులకు వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో కాలనీవాసులు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైడి అంకయ్య కాలనీవాసులకు బియ్యము, కూరగాయలు, పాలు, బ్రెడ్ తదితర సరుకులను కాలనీవాసులకు అందజేశారు. కార్యక్రమంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధులు రమేష్ నాథ్, తహసున్నిస్సా బేగం, సిపిఐ నాయకులు గురవయ్య శివకుమార్, ముని చందు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల్ని మోసగించడానికే సంతకాలు నాటకం

**– తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు,**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ మోహన్ రెడ్డి తన తండ్రి మరణవార్త ఖరారు కాకముందే ముఖ్యమంత్రి పదవి కోసం తన అనుయాయులు చేత సంతకాల సేకరణ నాటకాన్ని ప్రదర్శింప చేసిన జగన్ మోహన్ రెడ్డి మరో సారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల్ని మోసం చేయడానికే రోడ్డెక్కి సంతకాలు నాటకం ఆడుతున్నారని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. ఈ సందర్భంగా పాత విధానంలో కట్టిన ఐదు మెడికల్ కళాశాలలో 213. 42.5 శాతం ఫ్రీ సీట్లు వస్తే, పీపీపీ మోడల్ లో కట్టే మెడికల్ కాలేజీలలో 850 ఫ్రీ సీట్లు పెరుగుతాయని, దానర్ధం ఎక్కువ మంది పేద విద్యార్థులు తమ డాక్టర్ కలను నెరవేర్చుకోవచ్చు. అంతేకాకుండా పేదలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్యం కూడా అందుబాటులోకి వస్తుంది. పీపీపీ విధానంలో కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల్లో నాణ్యమైన ఉచిత వైద్యం అందిస్తే వైసీపీకి వచ్చిన అభ్యంతరం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్న వ్యక్తులు వారికి అనారోగ్యం కలిగితే కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారని, అలా కాకుండా వైసిపి నాయకులందరూ వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళాలని సూచించారు. గత పాలకులు అనుసరించిన విధానంతో ఆస్పత్రులు కడితే కనీసం 20 ఏళ్లు పడుతుందని, అప్పటి వరకూ పేదలు ఇబ్బందులు పడకుండా పీపీపీ విధానంలో రెండేళ్లలోనే ఆస్పత్రులు అందుబాటులోకి వస్తున్నాయని గుర్తు చేశారు. విశాఖను విశ్వ నగరంగా తీర్చిదిద్దడానికి గూగుల్ ఏఐ హబ్ ఊతం ఇస్తుందని తెలిపారు. విశాఖలో గూగుల్ హబ్.. భారత డిజిటల్ సార్వభౌమత్వానికి నూతన ప్రతీక అని, ఈ గూగుల్ హబ్ చుట్టూ ఒక శక్తివంతమైన టెక్నాలజీ క్లస్టర్ ఏర్పడుతుంది. వైసిపి వారికి మానసిక స్థిరత్వం లోపించినట్లు తెలుస్తోందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకులు మణి,సులేమాన్,గంగనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాబుకు కనువిప్పు కల్పించేందుకె కోటి సంతకాలు

**– కోటి సంతకాల పోస్టర్ లను ఆవిష్కరణ చేసిన కామిరెడ్డి**
**– వారం రోజుల పాటు మండలంలో రచ్చబండ కార్యక్రమం**
**– వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి**

**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కనువిప్పు కల్పించేందుకే వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి నేత్రుత్వంలో కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చిల్లకూరు గ్రామంలో ఉన్న వైసీపీ కార్యాలయంలో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే, సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కిలివేటి సంజీవయ్య ఆదేశాలు మేరకు కోటి సంతకాల సేకరణ పోస్టర్ లను అయన ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిర్వాకంతో ఇప్పటికే ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయానన్నారు.ఇప్పుడు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటేకరణ పేరుతో రాష్ట్ర ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాటాడం దుర్మార్గమన్నారు. మెడికల్ కాలేజీ లు నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు ఉన్నప్పటికీ ప్రవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధపడిందన్నారు.వైయస్సార్సిపీ ప్రతిష్టకు చురుగ్గా పని చేసే వారికె గ్రామ,అనుబంధ కమిటీలో చోటు కల్పించాలని సూచించారు.ఈ నెల 28 వ తేదీన సూళ్లూరుపేట నియోజకవర్గంలో జరగబోయే ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ర్యాలీ కి మండలంలోని



నాయకులు కార్యకర్తలు వైసీపీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి,జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,వైసీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం,వైసీపీ సీనియర్ నాయకులు కరుణం రఘు నాయుడు,వైసీపీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ ఎక్సక్యూటివ్ మెంబెర్ మద్దాల కీర్తి కిరణ్ రెడ్డి, మండల యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్ర,బీసీ సెల్ అధ్యక్షులు గంజి దయా కృష్ణా యాదవ్,నాయకులు ఎల్లు మెహన్,అట్ల కృష్ణయ్య,శ్రీపురం మునిరాజ, తూముల కోటి తదితరులు పాల్గొన్నారు.

# రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం

**- శ్రీకాళహస్తి ఏపిజిఇఎ అధ్యక్షురాలు శాంతి దుర్గ**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు సంఘం ఏపిజిఇఎ ఆధ్వర్యంలో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి సిడిపిఓ శాంతి దుర్గ ప్రారంభించారు. శ్రీకాళహస్తి సిడిపిఓ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు సూచనల మేరకు రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని భోజన విరామం సమయంలో శ్రీకాళహస్తి సిడిపిఓ శాంతి దుర్గ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శాంతి దుర్గ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలలో డిఏ గురించి, రావలసిన డిఏలు గురించి పిఆర్సి అరియర్స్, రావాల్సిన బకాయిల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుల వారి ప్రభుత్వానికి చేసిన విన్నపాలు వీడియో లను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ పి జి ఇ ఎ శ్రీకాళహస్తి అధ్యక్షురాలు శాంతి దుర్గ, కార్యదర్శులు శ్రీనాథ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ సిపాయితో వైసిపి టౌన్ యూత్ ప్రెసిడెంట్ ఎంముని కృష్ణారెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఎమ్మెల్సీ రష్ హాస్పిటల్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంని వైయస్ఆర్సీపీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ మల్లెంబాకం మునికృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి దుశ్యాలవతో సత్కరించి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ యువకులంతా ఉత్సాహంతో నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ నిర్వహించే మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం పిపిపి



విధానంతో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న మెడికల్ కళాశాల ప్రైవేటీకరం ద్వారా పేద బడుగు బలహీన వర్గాలు విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు ఈ పి పి పి విధానాన్ని రద్దు పరచాలని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు అలాగే వైఎస్ఆర్సిపి నియోజవర్గంలోని అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన వన్నె కుల క్షత్రియులను గుర్తించి నామినేట్ పదవులను ఇచ్చిందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం వన్నె కుల క్షత్రియులను వాడుకొని నామినేట్ పదవులు ఇవ్వకుండా మోసం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గపు వైఎస్ఆర్సిపి న్యాయ సలహాదారుడు సున్నపు లక్ష్మీపతి రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మధు రెడ్డి, సుధాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన జయప్రదం చేయండి

**కుప్పం,మేజర్ న్యూస్:** నవంబరు 1 న హైదరాబాద్ కేంద్రంగా జరుగు దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎంపీ ప్రకాష్, కుప్పం ఎం ఎస్ పి కో ఇంచార్జ్ పి వెంకటేష్ లు కోరారు.ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల కుప్పం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎంపీ ప్రకాష్, కుప్పం ఎం ఎస్ పి కో ఇంచార్జ్ పి వెంకటేష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి గారి మీద జరిగిన అనాగారిక దాడిని ఖండిస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నవంబర్ 1 న చలో హైదరాబాద్ దళితుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకునే విధంగా దేశవ్యాప్తంగా దాడులు చేసే వ్యక్తులకు శక్తులకు భయం పుట్టేలా మన వర్గాల్లో ఆత్మ దైర్యం నింపేలా ఆత్మగౌరవ ర్యాలీను చేపట్టాలని వివరిస్తూ నిరసన ప్రదర్శన మహా ర్యాలీని విజయవంతం చేయడానికి కుప్పం నియోజకవర్గంలో అధిక సంఖ్యలో బయలుదేరి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామన్నారు.ఈ సమావేశాలలో కుప్పం గౌరవ అధ్యక్షులు పాపన్న,ఎం ఎస్ పి రామకుప్పం మండలం ఇంచార్జ్ గోవింద, కుప్పం మండల ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షుడు రాజేష్, రామకుప్పం ఎం ఎస్ పి అధ్యక్షులు జయప్ప, రామకుప్పం ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు పలని, రమేష్, జీ వెంకటేష్, శంకర్ గణేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మొంథా తుఫాను ప్రభావం ఐదు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు

**- "మొంథా" తుఫానును తేలికగా తీసుకోకుండా అప్రమత్తంగా ఉండాలి**
**- నియోజకవర్గ,మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రాంతాలో తప్పనిసరిగా ఉండాలి**
**- ముంపుకు గురయ్యే ప్రాంతాలను ముందుగా గుర్తించి పునరావాస కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**
**- ప్రజలెవ్వరూ కుంటలు, కొలనులు, చెరువులు, నదులు వద్ద ఈత కొట్టేందుకు, చేపలు పట్టేందుకు వెళ్లరాదు**
**- ప్రజలు ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు గమనించినా తిరుపతి కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 0877-2236007 ను సంప్రదించాలి**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** "మొంథా" తుఫాను ప్రభావంతో జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో తుఫాను సందర్భంగా తీసుకోవలసిన చర్యలపై సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "మొంథా" తుఫానును తేలికగా తీసుకోరాదని, ఈ నెల 27,28,29 తేదీలలో ఇది మరింత తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రత్యేకించి మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన కేంద్రాలలో తప్పనిసరిగా ఉంటూ తుఫాను సందర్భంగా ఎప్పటికప్పుడు తలెత్తే పరిస్థితులపై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు, రెవెన్యు,అగ్నిమాపక శాఖ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి తదితర అనుబంధ శాఖలు సమన్వయము చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కాలువలులో చెత్తచెదారం అడ్డుపడి నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ పి ఎస్ డి సి ఎల్ కు సంబంధించి విద్యుత్ స్థంబాలు, తదితర పరికరాలను ముందుగానే సమకూర్చుకొని, విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. ఆ శాఖకు సంబందించిన సిబ్బంది అందరు వారి వారి ప్రాంతాలలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బందిని నియమించుకొని ఎప్పటికప్పుడు మేజర్ ప్రాజెక్ట్స్, మైనర్ ప్రాజెక్ట్స్, కెనాల్స్ ను తరచుగా నీటి మట్టాలను పరిశీలిస్తూ తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఈ కి సూచించారు. జిల్లాలో వర్షాల కారణంగా నీట మునిగే పంటలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వర్షాల సందర్భంగా పిడుగుపాటుకు గురి కాకుండా ఉండేందుకు పశువులు, గొర్రెలు, మేకలు తదితర జీవాలును మేతకు తీసుకెళ్ళకుండా రైతులను, ప్రజలను అప్రమత్తం చేయాల్సిందిగా పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. మత్స్యశాఖ అధికారులు తీరప్రాంతాల్లోని మత్స్యకారులు తుఫాను సమయంలో వేటకు వెళ్ళకుండా, ప్రమాదాలకు గురిఅవ్వకుండా మత్స్యకారులకు ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ప్రమాద ఘటనలు సకాలంలో తెలియజేసేందుకు సిగ్నల్ అంతరాయం కలగకుండా సెల్ టవర్ల వద్ద జనరేటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆర్ డబ్ల్యుఎస్ అధికారులు వర్షాభావ ప్రాంతాలలో సురక్షిత నీటిని అందించేలా చర్యలుతీసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా డిపిఓ, డిఎల్డిఓ లను ఆదేశించారు.

వర్షాల కారణంగా వైద్యాధికారులు వారు వారు పనిచేస్తున్న కేంద్రాలలో తప్పనిసరిగా ఉండాలని, కేంద్రాలలో సరిపడా మందులను ముందుగా సిద్దం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. పోలీసు రెవెన్యు సిబ్బంది సమన్వయము చేసుకొని నదీ పరివాహక ప్రాంతాల వద్ద ప్రజలు, యువకులు, పిల్లలు వెళ్ళకుండా అప్రమత్తం చేస్తూ గ్రామాలలో టాం..టాం.. వేయించాలన్నారు. ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర సరుకులను కూడా ముందస్తుగానే సమకూర్చుకొని ఉంచుకోవాలన్నారు. జిల్లా ఎస్. పి సుబ్బారాయుడు మాట్లాడుతూ "మొంథా" తుఫానును ఎదుర్కొనేందుకు అన్ని సహాయక చర్యలు తీసుకోవడంలో భాగంగా, జిల్లాలోని ఆర్ డిఓ లు, తహసీల్దార్ లు, ఇతర లైన్ డిపార్టుమెంట్లు సమన్వయము చేసుకోవాలన్నారు. అలాగే ముందస్తుగా జేసిబిలు, క్రేన్ లు, రేడియం స్టిక్కర్ జాకెట్స్, రైన్ కోట్స్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ నరసింహులు, ఆర్ డి ఓ లు, తహసీల్దార్ లు, మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా



## గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనను తిరస్కరించిన రూరల్ మండలం ప్రజా ప్రతినిధులు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి ప్రజల కోసం ఎంతోకాలంగాఎదురుచూస్తున్న గ్రేటర్ తిరుపతి ప్రతిపాదన ను శనివారం తిరుపతి రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో రూరల్ మండల ప్రజాప్రతినిధులు ఒకరు ఇద్దరు మినహాయించి మిగతావారు గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనను తిరస్కరించడం జరిగింది. అనంతరం మండల పరిధిలోని అన్ని శాఖలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలను, సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే రూరల్ మండల పరిధిలోని పారిశుద్ధ్యం, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, ప్రజాఆరోగ్యం తదితర విషయాలు, సమస్యలపై ప్రజాప్రతినిధులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, వైస్ ఎంపీపీ యశోదమ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అభివృద్ధి అధికారి దయాసాగర్, గ్రామ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వీర రాఘవలు నాయుడు అనారోగ్యంతో మృతి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం కేఎం పురం పంచాయతీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ చెందిన తాళ్ళపాక వీర రాఘవులు నాయుడు అనారోగ్యంతో శనివారం సాయంత్రం మృతి చెందాడు. ఇతను రాజకుమార్ స్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి. ఇతను మృతి పట్ల పదవి విరమణ చెందిన ఉద్యోగులు అతని దగ్గర చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఉన్న సుభాష్ చంద్రబోస్ వారి ఇంటి వద్ద దహనక్రియలు నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## సోమవారం పీజీఆర్ఎస్ రద్దు

**- తహసీల్దార్ సిహెచ్ హరికృష్ణ**



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** "మొంథా" తుఫాను కారణంగా మండలంలో ప్రతి సోమవారం నాడు నిర్వహిచించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు రద్దు చేయడం జరిగిందని తహసీల్దార్ సి హెచ్ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు "మొంథా" తుఫాను కారణంగా సహాయకచర్యలలో ఉన్నందువలన ప్రజలెవ్వరికీ ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను సోమవారం నాటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మండలంలో రద్దు చేశామన్నారు. ఈ అంశాన్ని ప్రజలందరూ గమనించాలని కోరారు.

## ఈత కోసం వెళ్ళి గల్లంతైన విద్యార్థుల మృతదేహాలు లభ్యం

**- 24 గంటల పాటు శ్రమించి మృతదేహాలను వెలికి తీసిన పోలీసులు.**
**- మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగింత**
**- మృతిచెందిన విద్యార్థుల తల్లిదండ్రులు శోకసముద్రంలో**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేదాంతపురం వద్ద శుక్రవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో స్వర్ణముఖి నదిలో సరదాగా ఈతకు దిగిన నలుగురు బాలురు ఆకస్మికంగా పెరిగిన నది ప్రవాహానికి కొట్టుకుపోయి గల్లంతయ్యారు. సమాచారం అందిన వెంటనే తిరుపతి జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్పీ స్థానిక పోలీసు సిబ్బంది, ఫైర్ సిబ్బంది ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలతో కలిసి రక్షణ శోధన చర్యలను ముమ్మరం చేశారు, ఇందులో డ్రోన్‌ల సహాయంతో గాలింపు, పరిశీలన చర్యలు కూడా చేపట్టబడినవి. సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగింది రక్షణ చర్యలలో భాగంగా శుక్రవారం ఒక బాలుని మృతదేహాన్ని పోలీసులు రిస్క్ చేసి వెలికి తీశారు. మిగిలిన ముగ్గురు బాలుర కోసం పోలీసులు, ఫైర్ సిబ్బంది ఎస్ డి ఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో 24 గంటలు శోధన చర్యలను కొనసాగించి మిగిలిన మూడు శవాలను శనివారం కనుగొని వెలికి తీశారు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. పోలీసులు, మృతిచెందిన నలుగురు విద్యార్థుల తల్లిదండ్రులు శోకసముద్రంలో తల్లడిల్లి పోయారు ఈ విషాద ఘటన చూసిన ప్రతి ఒక్కరు కన్నీటి పర్యంత అయ్యారు.

## పేటలో వైసిపీ, ప్రజా ఉద్యమంపై పోస్టర్ ఆవిష్కరణ

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట వైసిపి కార్యాలయంలో మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి, ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైయస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ శనివారం ప్రజా ఉద్యమం, పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లల భవిషత్ కోసం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్



మోహన్ రెడ్డి 17 కాలేజిల ను మంజూరు చేసి కాలేజిల నిర్మాణాలు చేపట్టి వాటిలో 5. కాలేజీలను పూర్తి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని అన్నారు. ఆలాంటి మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రవేటి కరణ చేయడం పై పార్టీ అధ్యక్షుడు ఆదేశాల మేరకు ఈ నెల 28 కాలేజీల ప్రవేటికరణపై ప్రజా వ్యతిరేక ఉద్యమం సూళ్లూరుపేటలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్‌టిసి బస్టాండ్ నుండి ర్యాలీగా బయ లుదేరి ఆర్డిఓ కి వినతి పత్రం సమర్పించను న్నట్లు తెలిపారు. ప్రజా ఉద్యమంలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్ చార్జీ కిలివేటి సంజీవయ్య పర్యేక్షణలో కోటి సంతకాల సేకరణ ప్రారంభమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసు మెదిలియార్, సుబ్రమణ్యం రెడ్డి, పురపాలక సంఘం వైయస్ ప్రసిడెంట్ చిన్ని సత్యనారాయణ, రామక్రిష్ణారెడ్డి, కర్లపూడి సురేష్, బాబు రెడ్డి, తుపాకుల ప్రసాద్, బద్దె పూడి మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## డిఎస్‌పి పర్యవేక్షణలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**బంగారుపాళ్యం మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, పోలీసు స్టేషన్ నందు శనివారం చిత్తూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పలమనేర్ డి.ఎస్.పి పర్యవేక్షణలో, బంగారు పాల్యం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు పోలీస్ స్టేషన్ నందు గల రౌడీ షీటర్లు కు మీరు ఎక్కడ గాని గలాటాలు, దౌర్జన్యాలు, పాల్పడకుండా గ్రామాల నందు సత్ ప్రవర్తన కలిగి ఉండాలని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది, మరియు గ్రామా లో మీరు ఏవైనా ప్రజలకు గ్రామస్తులకు మహిళలకు ఏవైనా ఇబ్బందులు కలిగించి మీపైన స్టేషన్ నందు ఫిర్యాదు గానీ కంప్లీట్ గాని ఎవరైనా ఇస్తే మీపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని సిఐ కత్తి శ్రీనివాసులు రౌడీ షీటర్లు కు కౌన్సిలింగ్ ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై టీ ప్రసాద్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## కొల్లాగుంట చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మండలం కొల్లాగుంట చెక్ పోస్ట్ వద్ద శనివారం రాత్రి ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్ వాహనాలను తనిఖీ నిర్వహించారు. అనంతరం వాహనాలు రికార్డు లేని వాహనాలకు అపరాధం వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## డిప్యుటేషన్‌పై డైట్ బోధన పోస్టుల భర్తీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాలలో గల జిల్లా విద్య శిక్షణా సంస్థ (డైట్)లలోని ఖాళీలను భర్తీ చేసేందుకు డిప్యూటేషన్ ప్రాతిపదికన నియమించడానికి పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేయడమైనది. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్ యాజమాన్య పాఠశాలలో పనిచేస్తున్నఅర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్‌లను వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించి, త్రీ మెన్ కమిటీ ద్వారా డైట్ లలో నియమించడానికి నోటిఫికేషన్ జారీ చేయడమైనది. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా, జిల్లా విద్యాశాఖ అధికారి కన్వీనర్‌గా డైట్ ప్రిన్సిపాల్ సభ్యులుగా ఉంటారు. దీనికిగాను 23 -10 -2025 నుండి 29 -10- 2025 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులను ఇప్పటివరకు గూగుల్ ఫారం ద్వారా స్వీకరించగా ఇప్పటినుండి లీప్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకొన వలెను. గతంలో గూగుల్ ఫారం ద్వారా అప్లికేషన్ సబ్మిట్ చేసిన వారు కూడా మరలా ఇప్పుడు లీప్ యాప్ ద్వారా సబ్మిట్ చేయవలెను. అలాగే లీప్ యాప్ లోనే అప్లికేషన్ ఫామ్ లింకు కూడా ఉంటుంది. ఆ లింకు ద్వారా అప్లికేషన్ ఫామ్ ను ఫిజికల్ గా డౌన్లోడ్ చేసుకొని దరఖాస్తు పూర్తి చేసి సంబంధిత అధికారిచే కౌంటర్ సైన్ చేయించి మీ జిల్లా విద్యాశాఖాధికారి గారి కార్యాలయంలో సబ్మిట్ చేయవలెను. తర్వాత 30 -10 -2025 నుండి 31 -10 -2025 వరకు అప్లికేషన్ స్క్రూటినీ జరుగుతుంది. స్క్రూటినీ అనంతరం తగు అర్హతలు ఉన్నవారికి 05-11-2025 నుండి 08 -11-2025 వరకు మొత్తం ఆరు సెషన్లలో వ్రాత పరీక్ష నిర్వహించబడుతుంది. అనంతరం 13-11-2025న ఫలితాలు వెల్లడించ బడతాయి. 14-11-2025 నుండి 15-11 -2025 వరకు త్రీ మెన్ కమిటీ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించబడుతుంది. వ్రాత పరీక్ష మార్కులు, ఇంటర్వ్యూ మార్కులు ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి ఆర్డర్స్ ఇవ్వబడతాయి. 19-11-2025 సంబంధిత డైట్ లో డిప్యుటేషన్ అండర్ ఫారిన్ సర్వీస్‌పై జాయిన్ కావలసి ఉంటుంది. దీనికిగాను ప్రొసీడింగ్స్‌లో గైడెన్స్, వేకెన్సీ పొజిషన్ ఇవ్వడం జరిగినది. కావున ఆ గైడెన్స్ క్షుణ్ణంగా అవగాహన చేసుకున్న తరువాత అప్లికేషన్ను సబ్మిట్ చేయవలెను. ఆయా జిల్లాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు 31 -10 -2025 నాటికి 58 సంవత్సరాలు నిండ రాదు. 31-10-2025 నాటికి కనీసం 5 స్కూల్ అసిస్టెంట్‌గా సర్వీస్ పూర్తి చేసి ఉండవలెను.

## 28న ప్రజా ఉద్యమం ర్యాలీని విజయవంతం చేయండి

### డాక్టర్ సునీల్ కుమార్

**బంగారు పాల్యం, సూర్యన్యూస్:** పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలంలో శనివారం పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది. వైయస్ఆర్ సీపీ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 28వ తేదీన పూతలపట్టు నియోజకవర్గం మండల కేంద్రం లో జరిగే ప్రజా ఉద్యమం ర్యాలీ. ప్రజా ఉద్యమం పోరుబాట జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ప్రజలు పెద్ద ఎత్తున ఈ ర్యాలీకి తరలిరావాలని, పూతలపట్టు అంబేద్కర్ విగ్రహం నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ రద్దు చేయాలని డిమాండ్ పై ర్యాలీ. ప్రజల ఆస్తులను కూటమి తమ అనుచరులకు అప్పనంగా పంచిపెడుతున్నారు. కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను తక్కువ ధరలకు ఇవ్వడం దుర్మార్గం. ప్రజల హక్కులను కాలరాసే హక్కు ఏ ప్రభుత్వానికి లేదు. వీటిపై వైఎస్ఆర్సిపి చేపట్టే ప్రజా ఉద్యమ ర్యాలీని జయప్రదం చేయాలని పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ప్రతినిధులు అభిమానులు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పిలుపు నిచ్చారు.

## ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నది

### ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి సర్కార్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడు




తున్నదని ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి సర్కార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్‌చైర్మన్ షేక్ అబ్దుల్ ఆఫీజ్ వారి అధ్యక్షతన వక్ఫ్ భూముల కంప్యూటరీకరణపై జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి చిన్నారెడ్డి, చిత్తూరు ఎపిఎస్ఎంఎఫ్ సిఈఓడి హరినాథ్ రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఇన్స్పెక్టర్ రియాజ్‌లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి సర్కార్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మసీదులకు సంబంధిత ముత్తవల్లి ప్రెసిడెంట్లు జిల్లాలోని అన్ని పార్టీలకు చెందిన ముస్లిం నాయకులకు వక్ఫ్ భూముల వివరా లు ఉమీద్ పోర్టల్ నందు నమోదు చేయు ప్రక్రియను వివరించారు. జిల్లాలో వక్ఫ్ బోర్డు రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ తెలిపారు. అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ మంత్రి మహ్మద్ ఫరూక్ ఆదేశాల మేరకు జిల్లాలకు చెందిన ముతవల్లీలు, నిర్వహణ కమిటీల కోసం వక్స్ రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు, వక్ఫ్ రికార్డులు, ఆస్తులు, ఆదాయం నిర్వహణలో పారదర్శకతను పెంచి, మిగిలిన ఆదాయాన్ని ముస్లిం సమాజ సంక్షేమానికి ఎలా ఉపయోగించాలో మార్గనిర్దేశం చేశారు. ఆన్లైన్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తుల సమాచారాన్ని అప్లోడ్ చేసే సమయంలో జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సహాయం తీసుకోవాలని ముతవల్లీలు, నిర్వహణ కమిటీలను ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన వక్ఫ్ బోర్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కులపై అలుపెరగని పోరాటం చేస్తాం

### రాష్ట్ర జేపీసీ చైర్మన్, ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలపై ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అలుపెరగని పోరాటాన్ని నిర్వహిస్తుందని రాష్ట్ర ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్ తెలిపారు. శనివారం స్థానిక ఎన్జీవో హోంలో చిత్తూరు జిల్లాలోని ఏపీ ఎన్జీవో తాలూకా నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి డివి రమణ, జిల్లా అధ్యక్షులు కెవి రాఘవులతోపాటు పలువురు జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. స్థానిక గాంధీ విగ్రహం నుండి ఎన్జీవో హోం వరకు ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్జీవో హోంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలంలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై నిర్వహించిన పోరాటాల ఫలితంగా కొన్ని హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంనకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్, శివప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటే , జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రదీప్, మురళి, సురేశ్, కె.సురేష్, పుమాల, లక్ష్మీపతి, మహేష్, భాను ప్రకాశ్, సుభాస్, హరి, గురునాధం, జ్యోతి, పురుషోత్తం రెడ్డి, బాల సుబ్రమణ్యం, సురేశ్ రెడ్డి శేఖర్ లతోపాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల విభజనకు సహకరించండి

### నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** 167 తిరుపతి నియోజకవర్గ పరిధి లో 1200 కంటే ఎక్కువ ఓట్లు కలిగిన కేంద్రాలను విభజించేందుకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతిపాదనలను పరిశీలించిన కమిషనర్ సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగుచర్యలు తీసుకుంటామని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి తెలిపారు. 274 పోలింగ్ కేంద్రాల్లో 14 పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్పు చేయనున్నామని తెలిపారు. నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల్లో నాలుగు పోలింగ్ కేంద్రాల పేరు మార్పు చేయనున్నామని తెలిపారు. మొత్తం 274 పోలింగ్ కేంద్రాల్లో 89 పోలింగ్ కేంద్రాల్లో 1200కు మించి ఓటర్లు ఉన్నందున ఆ ఓట్లను విభజించి 84 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో డీలీషన్ కలపడం వంటివి ఏమి లేవన్నారు. వీటన్నింటికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సమ్మతం తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహసీల్దార్ సురేష్ బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంథా తుఫాన్‌తో జాగ్రత్త : ఎస్సై నాగరాజు

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** రానున్న 72 గంటలో కేంద్ర వాతావరణ శాఖ ఆదేశాలు మేరకు మంథా తుఫాన్ దూసుకువస్తున్న నేపథ్యంలో మండలంలోని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని మండల ఎస్సై కె.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు ఇప్పటికే మండలంలో వాగులు వంకలు పొంగి పొర్లు తున్నాయాన్నారు. రానున్న మంథా తుఫాన్ కారణంగా వరద ప్రవాహం తీవ్రంగా ఉంటుందని మండల ప్రజలు వెంటనే అప్రమత్తం అవ్వాలన్నారు. రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో ప్రజలెవ్వరు అవసరమైతే తప్ప ప్రయాణాలు చేయరాదన్నారు. తుఫాను, తీవ్ర వర్షాలు కురిసే సమయంలో పిడుగులు పడే



అవకాశం ఉన్నందున పశువులు, గొర్రెలు, మేకలు తదితర జీవాలను మేతకు తీసుకెళ్ళకుండా సురక్షిత ప్రాంతాలలో ఉంచాలన్నారు.పిడుగులు పడే సమయంలో చెట్లు, సెల్‌టవర్లు, శిధిలావస్థలో ఉన్న భవనాల వద్ద ఉండరాదన్నారు.నీటి కుంటలు,కాలువలు, చెరువులు, నదీ పరివాహక, సముద్ర తీర ప్రాంతాలకు ఈత కొట్టేందుకు, చేపలు పట్టేందుకు వెళ్ళరాదన్నారు. ముఖ్యంగా పిల్లలు, యువకులు నీటి కుంటలు,కాలువలు, చెరువులు, నదీ పరివాహక, సముద్ర తీర ప్రాంతాల వద్దకు వెళ్ళకుండా వారి తల్లితండ్రులు జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రజలుకు ఏమైనా విపత్కరమైన సమస్యలు ఉంటే వెంటనే పోలీస్ శాఖ దృష్టికి తీసుకొని రావాలని మండల ప్రజలను కోరారు.

## బాధితులకు ఆర్థిక సాయం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణం ఆర్టీసీ బస్టాండ్ వద్ద కాలువ పూడిక తీయు పనులు జరుగుతుండగా గోడ కూలిన ఘటనలో గాయపడిన వారికి, మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ తరఫున ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. గాయపడిన ముగ్గురు కార్మికులకు ఒక్కొక్కరికి యాభై వేల రూపాయల చొప్పున మొత్తం ఒక లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సాయంను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అందించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పి.ఎస్. మునిరత్నం, కేపిఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సూచనల మేరకు ఆర్థిక సహాయం అందజేశారు. మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం తరఫున జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఐదు లక్షలు, పార్టీ తరఫున మూడు లక్షలు, మొత్తం ఎనిమిది లక్షల రూపాయల ఆర్థిక సాయంను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, అర్బన్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మునిసిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.





# విక్రమ్ కాలేజీ ఆధ్వర్యంలో జాబ్ మేళా

### యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు
### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ సిడాప్ ఆధ్వర్యంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఆదేశాల మేరకు విక్రమ్ డిగ్రీ కళాశాల శ్రీకాళహస్తిలో జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జాబ్ మేళాను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి 20 లక్షలు ఉద్యోగాలలో భాగంగా ఇక్కడ ఈరోజు జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి 13000. నుంచి 20000 వరకు కనీస వేతన సదుపాయం కలదు అని తెలియజేశారు. ఉద్యోగంలో సెలెక్ట్ కాని వారికి త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎస్‌విపి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, స్కిల్ హబ్‌లి ఏర్పాటు చేశామని అందులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడం నిరంతరం జరుగుతున్నది. బొజ్జల సుధీర్ రెడ్డి శాసనసభ్యులు మాట్లాడుతూ జాబ్ మేళాకు హాజరైన యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు 15 కంపెనీలు హాజరవుతున్నాయని మీకు నచ్చిన కంపెనీలో ఇంటర్వ్యూకి హాజరై ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. శ్రీకాళహస్తిలో లిస్కిట్ కళాశాలలో రాబోయే సంవత్సరం లోపల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ని ప్రారంభిస్తామని తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రతి 90 రోజులకు ఒకసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా నిరుద్యోగ యువత కోసం ఒక జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది తెలియజేశారు. అదేవిధంగా జనవరి-2026 తేది శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలలో ఉన్న కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించ బడుతుందని గౌరవ ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్. జి చంద్రశేఖర్, డైరెక్టర్, విక్రమ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ మాట్లాడుతూ మా చదువుకొని ఖాళీగా ఉన్నటువంటి వారికి ఫైనల్ ఇయర్ చదువు తున్నటువంటి వారికి ఇలాంటి జాబ్ మేళా జరగడం వల్ల ఉద్యోగ అవకాశాలు పొంది ఆర్థికంగా సాంఘికంగా వారి కుటుంబానికి అండగా ఉంటూ వారు ఎదుగుదలకి చాలా మంచిగా దోహదపడతారని తెలియజేశారు. అదేవిధంగా జాబ్ మేళాకు హాజరైన యువతీ యువకులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఆర్. లోకనాథం, డిఎస్డివో, మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకి 15 బహుళ జాతీయ కంపెనీలు మెగా జాబ్ మేళాకు హాజరు అవ్వగా 312 మంది హాజరవుగా 163 మంది వివిధ కంపెనీలకు ఉద్యోగం అర్హత పొందడం జరిగినది అలాగే 37 మంది ఇంటర్వ్యూ కు షార్ట్ లిస్ట్ అవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి.పట్టాభి, ప్రిన్సిపాల్, విక్రమ్ డిగ్రీకళాశాల, శ్రీకాళహస్తి, ఆర్. లోకనాథం, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, తిరుపతి జిల్లా చెంచయ్య నాయుడు, స్థానిక టిడిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు విక్రమ్ డిగ్రీ కళాశాల సిబ్బంది, ఏపీఎస్ఎస్‌డిసి తిరుపతి జిల్లా సిబ్బంది మొదలగువారు పాల్గొనడం జరిగింది.





## టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బొజ్జల

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలో ఏర్పేడు గ్రామంమలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఏర్పేడు మండలం అధ్యక్షులు పి నాగరాజు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొండ్రాజుకాల్వ గ్రామ పంచాయతీ పరిధిలో పులి సంచారం

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** తవణంపల్లి మండలంకు చెందిన కొండ్రాజుకాల్వ గ్రామంకు చెందిన కాలనీలోని అబ్బాస్ అనే వ్యక్తికి



చెందిన మేకలను పులి నోట కరచుకొని వెళ్లినట్లు సమాచారం. విషయాన్ని ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు. వెంటనే స్పందించిన ఫారెస్ట్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పర్యవేక్షించి చుట్టు పక్కల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఫారెస్ట్ అధికారులు. ఫారెస్ట్ డిపార్టుమెంటుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు. ఇదిలా ఉండగా శనివారం సాయంత్రం అరగొండకు సమీపంలోని కామాలూరుకు వెళ్లే దారిలో పులి కనిపించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటూ గ్రామంలో దండోరా వేయించిన గ్రామ పంచాయతీ సర్పంచ్, గ్రామస్తులను అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ తెలియజేశారు.